# ప్రజాపక్షం జిల్లా అనుబంధం

హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

శుక్రవారం 13 | ఫిబ్రవరి, 2026 | పేజీలు :08


## మహిళా సంఘాలకు భారీ ఆదాయం



వివరాలు మెయిన్‌లో...

## కొడవటంచ లక్ష్మీనరసింహస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలకు అన్ని ఏర్పాట్లు



### ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

**ప్రజాపక్షం/భూపాలపల్లి/రేగొండ :** భూపాలపల్లి నియోజకవర్గంలోని రేగొండ మండలంలో కొడవటంచ శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు (జాతర) మరియు పున: ప్రతిష్ఠాపన మహోత్సవాలకు అన్ని ఏర్పాట్లు చేయాలని వివిధ శాఖల అధికారులకు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు సూచించారు. ఎమ్మెల్యే స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ పరిసరాలను వివిధ శాఖల అధికారులు, గుత్తేదారులతో కలిసి పరిశీలించారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయానికి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తాగు నీరు, పారిశుద్ధ్యం, విద్యుత్, వైద్య సదుపాయాలు, ట్రాఫిక్ నియంత్రణ తదితర ఏర్పాట్లు సమగ్రంగా చేయాలని తెలిపారు. ఆలయ పరిసరాల్లో ప్రత్యేక శుభ్రత చర్యలు చేపట్టి, తాత్కాలిక మరుగుదొడ్లు, నీడ కొరకు చలువ పందిళ్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. భక్తుల రాకపోకలను దృష్టిలో ఉంచుకుని ఆర్టీసీ ప్రత్యేక బస్సులు నడపడం, పోలీస్ శాఖతో సమన్వయం చేసి భద్రతా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఉత్సవాల్లో సాంస్కృతిక కార్యక్రమాలు, అన్నదాన కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించేందుకు ఆలయ కమిటీ సభ్యులు, ప్రజాప్రతినిధులు, అధికారులు కలిసి పనిచేయాలన్నారు.

## ఓట్ల లెక్కింపు ప్రక్రియను పకడ్బందీగా, పారదర్శకంగా పూర్తి: కలెక్టర్ సత్యశారద



**ప్రజాపక్షం / నర్సంపేట :** మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియను పకడ్బందీగా, పారదర్శకంగా పూర్తిచేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. గురువారం నర్సంపేట పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో ఏర్పాటు చేసిన నర్సంపేట మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీలలో వార్డు ల వారీగా ఏర్పాటు చేసిన కౌంటింగ్ టేంటింగ్, అభ్యర్థుల గ్యాలరీలను పరిశీలించి అధికారులకు కలెక్టర్ పలు కీలక సూచనలు చేశారు. కౌంటింగ్ సిబ్బంది, అభ్యర్థులకు, మీడియా సౌకర్యాలు పరిశీలించారు. అనుమతి ఉన్న వ్యక్తులను మాత్రమే కౌంటింగ్ కేంద్రాల్లోకి అనుమతించాలని ఆదేశించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. వాహనాల పార్కింగ్ విషయంలో ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కౌంటింగ్ శుక్రవారం ఉదయం 8 గంటలకు ప్రారంభం అవుతుందని, మొత్తం 6 రౌండ్లలో, 10 ద్వారా కౌంటింగ్ ప్రక్రియ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఎన్నికల ప్రక్రియ ఎలాంటి అంతరాయం లేకుండా సజావుగా సాగేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, ఆర్డీఓ ఉమారాణి, మునిసిపల్ కమిషనర్ భాస్కర్, తహశీల్దార్ రవిచంద్రరెడ్డి, సిఐ సాయిరమణ, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా వ్యవస్థ బలోపేతం చేయాలి: కలెక్టర్



**ప్రజాపక్షం/సిద్దిపేట :** ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా వ్యవస్థను బలోపేతం చేయాలని సిద్దిపేట జిల్లా కలెక్టర్ కె.హైమావతి తెలిపారు. గురువారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర పాఠశాలలో మండల విద్యాశాఖ అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా వ్యవస్థను బలోపేతం చేయాలని అధికారులకు సూచించారు. విద్యా సంవత్సరంలో వచ్చే ఫలితాల ఆధారంగానే విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్లు పొందుతారని ప్రతి మండలంలో ఒక ప్రణాళిక రూపొందించాలని జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డికి ఆదేశించారు. రాబోయే 10వ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులను నిర్వహించి 100 శాతం ఉత్తీర్ణతను సాధించాలని తెలిపారు. ప్రతి పాఠశాలలో మోను ప్రకారం మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు పరచాలని అన్నారు. ఫ్రీ మెట్రిక్ స్కాలర్ షిఫ్ వేగం పెంచాలని కుల,ఆదాయ పత్రాలలో అలసత్వం అవుతున్నందున విద్యార్థుల పత్రాలు వెంటనే జారీ చేయాలని తహశీల్దార్లను ఫోన్ ద్వారా ఆదేశించారు. మీ సేవా కేంద్రాల్లో ధృవీకరణ పత్రాలకు అదనపు వసూళ్ళకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకోవాలని ఈడిఎం ఆనంద్‌కు ఫోన్ ద్వారా ఆదేశించారు.

## నత్త నడకన ఏడుపాయల జాతర పనులు

### పూర్తికాని క్యూలైన్లు చలువ పందిళ్లు

### తాత్కాలిక మరుగుదొడ్లు



**ప్రజాపక్షం/పాపన్నపేట:** తెలంగాణలో రెండవ అతిపెద్ద జాతరకు విచ్చేయుచున్న భక్తులకు ఇబ్బందులు కలగవద్దని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అదనపు కలెక్టర్ నగేష్ రెండుసార్లు జిల్లా స్థాయి అధికారులతో జాతర ఏర్పాట్లపై సమీక్షలు నిర్వహించారు. జాతరకు వచ్చే భక్తులకు ఇక్కట్లు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. జాతరకు రెండు రోజులు మాత్రమే గడువు ఉన్నప్పటికీ అధికారులు పనులు పూర్తి చేయడంలో నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. గురువారం సాయంత్రం వరకు క్యూలైన్లు, షవర్ బాతులు, తాత్కాలిక మరుగుదొడ్లు, చలవ పందిరిలు, ఏడుపాయల వనంలో విధిలైట్లు, రోడ్లు, నీటి ప్రమాదాలు జరగకుండా సూచిక బోర్డులో పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయ లేదు. జాతరకు రెండు రోజులు గడువు ఉంది. అయినప్పటికీ 50 పనులు పూర్తి కాలేదు.

**జాతరకు పకడ్బందీ ఏర్పాట్లు:అదనపు కలెక్టర్ నగేష్**

ఏడుపాయలు మహాశివరాత్రి సందర్భంగా మూడు రోజులపాటు జరిగే మహా జాతర పనులను గురువారం సాయంత్రం మెదక్ జిల్లా అదనపు కలెక్టర్ నగేష్, పరిశీలించారు. జాతర పరిసర ప్రాంతాలను వివిధ శాఖల అధికారులతో కలిసి కాలి నడకన వెళ్లి పరిశీలించారు. పూర్తికాని పనులపై అధికారులకు ఆరా తీశారు. శుక్రవారం సాయంత్రం లోగా వివిధ శాఖలకు చేపట్టే పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. వీరి వెంట ఆలయ ఈవో వీరేశం, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, మండల అధ్యక్షుడు గోవిందు నాయక్, వివిధ శాఖల అధికారులు ఉన్నారు.

## క్యాంటీన్ ప్రారంభించిన మంత్రి సీతక్క



**ప్రజాపక్షం/వెంకటాపూర్ :** ఈ నెల 15వ తేదీన మహా శివరాత్రి సందర్భంగా పాలంపేట రామప్పలో ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా క్యాంటీన్ రాష్ట్ర మంత్రి సీతక్క ప్రారంభించారు. అనంతరం రామప్ప ఆలయంలో రామలింగేశ్వర స్వామి దర్శనం చేసుకుని శివరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలని ఆలయ అధికారులకు ఆదేశించారు. మహా శివరాత్రి సందర్భంగా ఆలయ పరిసరాలు,పార్కింగ్ స్థలం పరిశీలించి శివరాత్రి పండుగ నిర్వహణలో భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలుగకుండా ఏర్పాటు చేయాలని మంత్రి సీతక్క అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్ , పంచాయతీ రాజ్ స్టేట్ డైరెక్టర్ బైరెడ్డి భగవాన్ రెడ్డి , కిసాన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గొల్లపల్లి రాజేందర్ గౌడ్ ,రామప్ప ఆలయ కమిటీ నూతన చైర్మన్ మిల్కురి ఐలయ్య ,వెంకటాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చెన్నోజు సూర్యనారాయణ ,మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ బండి శ్రీను, ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షుడు మామిడిశెట్టి కోటి,ఏటూరునాగారం బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఇర్సవడ్ల వెంకన్న ,ఆయా గ్రామాల సర్పంచులు ఆలయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎండాకాల తాగునీటి ఎద్దడి నివారణకు ముందస్తు ప్రణాళిక

ప్రజాపక్షం /ఎల్కతుర్తి : రాబోయే ఎండా కాలంలో త్రాగునీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టేందుకు ఎల్కతుర్తి మండల పరిషత్ కార్యాలయంలో గురు వారం సమీక్ష సమావేశం నిర్వహించబ డింది. ఈ సమావేశం మండల పరిషత్ అభి వృద్ధి అధికారి ఎన్.విజయ్ కుమార్ అధ్యక్ష తన జరిగింది.ఈ సందర్భంగా ఎన్.విజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రతి గ్రామంలో త్రాగునీటి వనరుల పరిస్థితిని సమీక్షించి బోర్‌వెల్లు ఓవర్ హెడ్ ట్యాంకులు పైప్‌లైన్ల మరమ్మతులు తక్షణమే పూర్తి చేయాలని సూచించారు.అధికారులు గ్రామాల వారీగా నివేదికలు సమర్పించి సమస్యలు, అవసరా లపై చర్చించారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా సమన్వయంతో పనిచేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండలం లోని అన్ని గ్రామాల సర్పంచులు, పంచా యతీ కార్యదర్శులు అలాగే ఆర్డబ్ల్యూఎస్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అనిల్, గ్రిడ్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాస్, మండల పంచాయతీ అధికారి సి.హెచ్. రవి, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ అనురాగ్ తదితర అధికారులు హాజరయ్యారు.

# ఎల్ఐసి సిబ్బంది దేశవ్యాప్త సమ్మె

ప్రజాపక్షం/జనగామ టౌన్: ఇన్సూరెన్స్ కార్పోరేషన్ ఎంప్లాయిస్ యూనియన్, జన గామ యూనిట్ వారి ఆధ్వర్యంలో గురు వారం ఒకరోజు సమ్మెను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఐసీఈయూ జన గామ యూనిట్ అధ్యక్షులు చిక్కుడు నర్సిం హులు, ప్రధాన కార్యదర్శి జూపాక రత్నప్ర ణయ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసు కొచ్చిన దుర్మార్గమైన లేబర్ కోడ్‌లను నిర సిస్తూ, భీమా రంగంలో 100శాతం ఎఫ్‌డీ ఐని ప్రభుత్వ భీమా రంగ డిజి ఇన్వెస్ట్‌మెం ట్‌ను, సాధారణ భీమా సంస్థల ప్రైవీకర ణను, యాజమాన్య ఏకపక్ష వైఖరిని వ్యతిరే కించారు. అలాగే క్లాస్ 3,4 క్యాడర్లో నియా మకాలను, అందరికీ 1995 పెన్షన్ స్కీంకు పెన్షన్ అప్డేషన్‌ను, అపరిశ్కృత సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ఈ కార్య క్రమంలో సీనియర్ ఉద్యోగులు అమర్నాథ్, శ్రీనివాస్, బుచ్చిరెడ్డి, కోశాధికారి కోమల్, తదితరులు పాల్గొన్నారు.

# నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు పరచాలి

ప్రజాపక్షం/జఫర్‌గఢ్: కార్మికులకు మరణ శాసనంగా తెచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు పరిచాలని రైతు సంఘం జిల్లా అధ్య క్షుడు రాపర్తి సోమయ్య, అంగన్వాడి జిల్లా అధ్యక్షురాలు మచ్చ శారద, ఐద్వా జిల్లా కార్యదర్శి ఎండీ షబానా అన్నారు. దేశ వ్యాప్త సమ్మె సందర్భంగా మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించి ఎంఆర్‌వోకు వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మిక, ప్రజా, రైతు వ్యతిరేక విధానాలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్ర మంలో సీఐటీయూ మండల కన్వీనర్ రాజు, ఐద్వా మండల కార్యదర్శి రజిత, రైతు సంఘం మండల కార్యదర్శి యాకయ్య, హమాలీ యూనియన్ నాయ కులు , తదితరులు పాల్గొన్నారు.

# విద్యతో పాటు క్రీడల్లో రాణించాలి

## టిపిసిసి ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీనుబాబు



ప్రజాపక్షం/మహాదేవపూర్; విద్యతో పాటు క్రీడల్లో రాణించాలని టిపిసిసి ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీను బాబు అన్నారు.గురువారం మండలకేంద్రంలోని గ్రీన్ వుడ్ పాఠశాల వార్షిక క్రీడా పోటీలను ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.ముందుగా గ్రీన్‌వుడ్ పాఠశాల కరస్పాండెంట్ చీర్ల శ్రీనివాస్ రెడ్డి,ప్రధానోపాధ్యాయుడు చీర్ల శ్రీనివాస్ రెడ్డి,డైరెక్టర్ ఆకుతోట రాజ్ కుమార్,పాఠ శాల విద్యార్థులు క్రీడా జ్యోతిని వెలిగించి టిపిసిసి ప్రధాన కార్యదర్శి శ్రీనుబాబుకు ఘన స్వాగతం పలికారు.అనం తరం పాఠశాల ఆవరణలో జ్యోతి ప్రజ్వలన చేసి జెండా ఆవిశ్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు క్రమశిక్షణ,ఆత్మ విశ్వాసం పెంచుతూ మానసిక ఒత్తిడిని తగ్గించి శారీరక దారుఢ్యాన్ని పెంచడంతో పాటు వ్యక్తిని ఉన్నతంగా తీర్చి దిద్దడంలో కీలక పాత పోషిస్తా యని అన్నారు.క్రీడల్లో ప్రావీణ్యం సాధించిన క్రీడాకా రులు విద్య ఉద్యోగాల్లో మాత్రమే కాకుండా జీవితంలో ఉన్నతంగా స్థిరపడేందుకు క్రీడలు దోహదపడతాయని అన్నారు.క్రీడా నియమ నిబంధనల ప్రకారం విద్యార్థులు క్రీడా పోటీల్లో పాల్గొని జాతీయ అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు. రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు ప్రాధాన్యతనిస్తూ గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించేం దుకు క్రీడలు నిర్వహిస్తోందని గ్రామీణ ప్రాంత యువ కులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.గ్రీన్‌వుడ్ పాఠశాల విద్యతోపాటు విద్యార్థుల్లోని క్రీడా నైపుణ్యాలను వెలికి తీసేలా ప్రోత్సహిస్తూ క్రీడల్లో రాణించేలా భవిశ్య త్తులో ఉన్నతంగా ఎదగడానికి చేస్తున్న కృషి అభినందని యమని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మెన్ కోట రాజబాబు,సర్పంచ్ హాసీనా బానో అక్బర్ ఖాన్,కాటారం మార్కెట్ కమిటీ చైర్మెన్ పంతకాని తిరు మల,ఉప సర్పంచ్ శ్రీజ,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతి నిధి విలాస్ రావు,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చీమల సందీప్,మాజీ ఎంపిటిసి ఆకుతోట సుదా కర్,వార్డు సభ్యులు అస్రార్ ఖురేషి,రాజమౌళి,గద్దం స్వామి,ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు,విద్యార్థినీ విద్యా ర్థులు పాల్గొన్నారు.

# నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలి

ప్రజాపక్షం/మంగపేట:మండల కేంద్రంలో నేడు దేశ వ్యాప్త సమ్మెలో భాగంగా కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని విబి జి రాంజీ బిల్లు సవరణ చట్టం రైతు వ్యతిరేక విధానాలన్నింటిని వెనక్కి తీసుకోవాలని సిఐటియు ఆధ్వర్యంలో దేశవ్యా ప్తంగా సమ్మె నిర్వహించడం జరిగింది దీనిలో భాగంగా సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో మంగపేట మండల కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గొప్ప సమ్మా రావు సమ్మెను ఉద్దేశించి మాట్లాడుతూ, దేశంలో బిజెపి ప్రభుత్వం కార్మిక సంఘాలు కార్మిక హక్కులు లేకుండా చేయాలని ఆలోచిస్తుందని దానిలో భాగంగానే నూతన చట్టాలను తీసుకువచ్చి పేద ప్రజలను నిరాదయులుగా చేసి పెట్టుబడిదారుల చేతుల్లో దేశాన్ని పెట్టాలని చూస్తుం దని అన్నారు ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసిందని వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్ లను తెచ్చి అమలు చేయాలని చూస్తోందని ఆయన మండిపడ్డారు. సిపిఎం మండల నాయకులు ఎల్బీ ముత్యాలు ఎస్ఎఫ్ఐ ప్రసాద్ మాట్లాడుతూ, జాతీయ గ్రామీణ ఉపాధి పథకాన్ని రద్దుచేసి విబిజి రాంజీ స్కీం తీసుకువచ్చి రాష్ట్రాలపై ఆర్థిక భారం అవుతుందని క్రమంగా ఉపాధి హామీ పథకాన్ని రూపుమాపే ఆలోచన చేయడం దుర్మార్గమైన చర్య అని అన్నారు. దశలవారీగా పోరాటాలు చేసి కార్మికుల హక్కుల కోసం ఎంతోమంది ప్రాణాలను సైతం లెక్కచేయకుండా సాధించుకున్న చట్టా లను తుంగలో తొక్కే దిశగా కేంద్ర ప్రభుత్వం ప్రవర్తించ డంపై ప్రజలందరూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారని అ న్నారు. ఇలాగే కొనసాగితే దేశవ్యాప్తంగా కార్మికులంద రూ ఏకమై పెద్ద ఎత్తున ఉద్యమ జ్వాలై దహించేస్తారని హె చ్చరించారు . సిపిఎం మండల నాయకులు జాన శేఖర్ సి ఐటియు మండల నాయకులు మడే రవి, ఆదివాసి గిరిజన సంఘం మండల కార్యదర్శి కురుసం చిరంజీవి ఆశా వ ర్కర్లు మడే శ్రావ్య కె.రజిత, స్వరూప, ప్రభావతి కే శోభ, అంగన్వాడీ టీచర్ పి.లక్ష్మీకాంత, పి.రాంబాయి, రాజ్యల క్ష్మి, కె.ఈశ్వరమ్మ, గ్రామ పంచాయతీ వర్కర్లుతదితర 20 0మంది వివిధ కార్మిక సంఘాల కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్కావెంజర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి




ప్రజాపక్షం/కన్నాయిగూడెం :మండల స్కావెంజర్ అసో సియేషన్ అధ్యక్షులు శ్రీరాముల లక్ష్మి ఆధ్వర్యంలో మండ లంలోని ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న స్కావెంజర్లు గురువారం సమ్మె చేపట్టారు. సమాన పనికి సమాన వేతనం అమలు చేసి కనీస వేతనంగా రూ.26,000 ఇవ్వా లని డిమాండ్ చేశారు. స్కావెంజర్లను ప్రభుత్వ ఉద్యోగు లుగా గుర్తించి, పేరు నమోదు చేసి రిజిస్టర్ నిర్వహించా లని, ఎఫ్ఆర్ఎస్ నమోదు చేయాలని కోరారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు పని చేయించుకుంటూ ఉద్యోగ భద్రత కల్పించకపోవడం అన్యాయమని ఆవేదన వ్యక్తం చేశారు. గ్లౌజులు, మాస్కులు, చీపుర్లు వంటి అవసరమైన సామాగ్రి అందించాలని కోరారు. ఈ సందర్భంగా జిల్లా నాయకులు యనమల ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ స్కావెంజర్ల హక్కుల కోసం పోరాటం కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ పాఠశాల స్కావెంజర్స్ అసోసియేషన్ తెలంగాణ ప్రతినిధులు మానక్క, ఉమారాణి, తిరుమల, కృష్ణవేణి, ఉత్తర, కౌసల్య, రాజేశ్వరి, శంకర్, రమణ, స్వరూప, సమ్మయ్య, నవీన, మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలనలో క్రీడారంగానికి పెద్ద పీట

## భూపాలపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు

ప్రజాపక్షం/గణపురం:సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభు త్వంలో క్రీడా రంగానికి పెద్ద పీట వేస్తున్నట్లు భూపాలపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. గురువారం భూపాలపల్లి నియోజకవర్గం గణ పురం మండలంలోని చెల్పూరు ప్రభుత్వ హైస్కూల్ మైదా నంలో ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సీఎం కప్ జిల్లా స్థాయి క్రీడా పోటీలను ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్తన్న మాట్లాడుతూ, క్రీడా రంగానికి ప్రజాపాలన ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని, గ్రామీణ ప్రాంతాల్లోని నైపుణ్యం కలిగిన క్రీడాకారులను ప్రోత్సహిం చేందుకు సీఎం కప్ పోటీలను ప్రభుత్వం నిర్వహిస్తుందని అన్నారు. విద్యార్థులు, క్రీడాకారులు ఈ పోటీల్లో తమ ప్రతిభలను కనపరిచి రాణిస్తే జాతీయ, రాష్ట్ర స్థాయిలో మంచి గుర్తింపుతో పాటు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని, పోటీల్లో పాల్గొనే క్రీడాకారులు గెలుపోటములను సమా నంగా స్వీకరించి ముందుకువెళ్ళాలన్నారు.

# విమానాశ్రయాల అభివృద్ధిపై పార్లమెంట్‌లో ప్రశ్నించిన ఎంపి కావ్య



ప్రజాపక్షం/వరంగల్ టౌన్ : తెలంగాణలో విమానాశ్రయాల మౌలిక వసతుల అభివృద్ధిపై వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య పార్లమెంట్‌లో ప్రశ్నిం చారు. ప్రయాణికుల సౌకర్యాలు, భద్రతా మౌలిక వసతుల పెంపుపై ఎంపీ లేవనెత్తిన ప్రశ్నకు కేంద్ర పౌర విమానయాన శాఖ లిఖిత పూర్వకంగా సమాధానం ఇచ్చింది.హైదరాబాద్ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్ర యంలో ప్రయాణికుల సామ ర్థ్యాన్ని 12 మిలియన్ నుంచి 34 మిలియన్‌కు పెంచినట్లు కేంద్రం వెల్లడించింది. కార్గో టెర్మినల్–2, ట్రాన్సిట్ లౌంజ్ ప్రారంభించ డంతో పాటు సుమారు రూ.1,325 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టి నట్లు తెలిపింది. ప్రధాన రహదారి విస్తరణ, బ్రావో ట్యాక్సీవే పొడి గింపు పనులు కొనసాగుతున్నాయని పేర్కొంది. అలాగే బేగంపేట విమానాశ్రయంలో రన్‌వే రీసర్ఫేసింగ్, పేవ్‌మెంట్ అప్‌గ్రేడేషన్, పెరి మీటర్ రోడ్ విస్తరణ వంటి పనులు పూర్తయ్యాయని, వీటికి రూ.42 కోట్ల వ్యయం చేసినట్లు కేంద్రం అంగీకరించింది. తెలంగాణలో విమాన రాకపోకలు వేగంగా పెరుగుతున్నప్పటికీ, కేంద్రం ఇప్పటివ రకు దశలవారీ అభివృద్ధి పేరుతో ఆలస్యం చేస్తోందన్న విమర్శలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య ప్రశ్నతో రాష్ట్ర విమానాశ్రయాల అభివృద్ధి అంశం జాతీయ స్థాయిలో చర్చకు వచ్చింది.ప్రాంతీయ అనుసంధానం పెంపు కోసం మరిన్ని నిధులు, వేగవంతమైన పనులు అవసరమని, తెలంగాణకు తగిన ప్రాధాన్యం ఇవ్వాలని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య కేంద్రాన్ని కోరారు.

# అంబేద్కర్ విగ్రహానికి వినతి

ప్రజాపక్షం/జఫర్‌గఢ్: దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం ఇచ్చి నిరసన తెలిపారు. ముఖ్య అతిథిగా సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, మండల కార్యదర్శి జువారి రమేష్ పాల్గొని మాట్లాడుతూ వెంటనే కార్మిక, కర్షక రైతు వ్యతిరేక విధానాలను విడనాడాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమ్మెతోనే కాదు భవిష్యత్‌లో అనేక రకమైన పోరాటాలు కేంద్ర ప్రభుత్వంపై ఆయన కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వల్లకొండ సుధాకర్, వేల్పుల పెద్ద రాములు, ఎల్లయ్య, డీహెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షులు ప్రభాకర్, రవి, ఆటో యూనియన్ నాయకులు వెంకన్న, యాకన్న, ఎండీ చంద్ పాషా, రాజు, అశోక్, అప్జల్, కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

# బ్రహ్మోత్సవాలకు నిరంతర విద్యుత్ సరఫరా

ప్రజాపక్షం/జఫర్‌గఢ్: బ్రహ్మోత్సవాలకు నిరంతర విద్యుత్ సరఫరా చేస్తున్నట్లు జనగామ జిల్లా ఎన్‌పిడిసిఎల్ ఎస్ఇ చెరుకు సంపత్‌రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని 33/11 కేవీ విద్యుత్ ఉపకేంద్రం పర్యవేక్షణలో ఘనపూర్ ఆపరేషన్ డిఇ సారయ్యతో కలిసి ఎస్ఈ చెరుకు సంపత్‌రెడ్డి మాట్లాడుతూ పాలకుర్తి శ్రీసోమే శ్వర లక్ష్మి నరసింహస్వామి ఆలయంలో ఈ నెల 14 నుంచి 18 వరకు జరిగే మహాశివరాత్రి జాతర బ్రహ్మోత్సవాలకు విద్యుత్ సరఫ రాలో అంతరాయం లేకుండా ఏర్పాట్లు చేశామన్నారు. ఈ కార్యక్ర మంలో పాలకుర్తి టౌన్ ఏఈ రణదీర్, లైన్మెన్ రంజిత్, అసిస్టెంట్ లైన్మెన్ రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయంలో మహాశివరాత్రి మహోత్సవాల కరపత్రం ఆవిష్కరణ

ప్రజాపక్షం/ఖిలా వరంగల్:శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి దేవాలయం కాశిబుగ్గలో గురువారం మహాశివరాత్రి మహోత్సవాల కరపత్రం పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పూర్వ ఆలయ అభి వృద్ధి కమిటీ గౌరవ అధ్యక్షులు 20వ డివిజన్ కార్పొరేటర్ గుంటేటి నరేంద్ర కుమార్, మాజీ కార్పొరేటర్ బయ్య స్వామి, కౌన్సిలర్ దూరం సంత్, డాక్టర్ గోనె జనదీశ్వర్, ఒరుగంటి కొమురయ్య, బోడ కుంట్ల వైకుంఠం, బందారి భాస్కర్, ముచ్చర్ల ప్రభాకర్, తోట బాల రాజు, మార్త అంజనేయులు, వలుదాసు గోపి, ఎస్ చిరంజీవి, పున్నం, తదితరులు పాల్గొన్నారు.

## ఫోటోలోని చిన్నారులను గుర్తిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వండి





**ప్రజాపక్షం/వరంగల్ క్రైమ్ :** గత నెల జనవరి మాసంలో కాజీపేట పోలీస్ స్టేషన్ పరిధిలో రైల్వే స్టేషన్ పరిసరాల్లో చిన్నారులను అపహరించి విక్రయాలకు పాల్పడుతున్న ముఠాను టాస్క్‌ఫోర్స్, కాజీపేట పోలీసులు సంయుక్తం అరెస్టు చేసి నిందితుల నుండి అపహరణకు గురైన చిన్నారులను రక్షించడం జరిగింది. రక్షించబడిన కొందరు చిన్నారులను వారి తల్లి దండ్రులను గుర్తించి అప్పగించడమైనది. అపహరణకు గురై రక్షించబడిన పై ఫోటోలోని మరో ముగ్గురు చిన్నారులు ప్రస్తుతం శిశు సంక్షేమ శాఖ సంరక్షణలో వున్నారు. నిందితులు ఇచ్చిన సమాచారంతో ఫోటోలోని చిన్నారులలో ఒకరైన 6 సంవత్సరాల వయస్సు బాబు 2023, అక్టోబర్ నెలలో కాజీపేట రైల్వే స్టేషన్ ప్లాట్ ఫారం నుండి నిందితులు అపహరించినట్లుగా వెల్లడించారు. మరో ఏడు మాసాల పాపను 2025, అక్టోబర్ లో మంచిర్యాల రైల్వే స్టేషన్ పరిసరాల నుండి, అలాగే మరో 5మాసాల పాపను నిందితులు రామగుండం రైల్వే స్టేషన్ పరిసరాల నుండి అపరిహరించినట్లుగా పోలీసుల విచారణలో తెలియజేసారు. ఈ ముగ్గురు చిన్నారులను ఎవరైన గుర్తించిట్లుయితే కాజీపేట్ పోలీస్ స్టేషన్ ఇన్స్‌స్పెక్టర్ సుధాకర్ రెడ్డి, సెల్ నంబర్ 8712685122 సంప్రదించి, తగిన రుజువులు చూపించిన రక్తసంబంధీకులకు చిన్నారులను అప్పగించబడుతుందని కాజీపేట ఇన్స్‌స్పెక్టర్ తెలియజేసారు.

## కోటగుళ్లను సందర్శించిన ఎస్‌పి

**ప్రజాపక్షం/గణపురం:**రానున్న మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని భూపాలపల్లి జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ ఐపిఎస్ గణపురం మండలంలోని ప్రసిద్ధ కోటగుళ్లను గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, దేవుడి ఆశీస్సులు పొందారు. మహాశివరాత్రి వేడుకల సందర్భంగా ఆలయం వద్ద చేపట్టాల్సిన భద్రతా ఏర్పాట్లు బందోబస్తు పై పోలీసు అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి సంపత్ రావు, సీఐ కరుణాకర్ రావు, ఎస్సై రేఖ అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

### కోటగుళ్ల శివరాత్రి మహోత్సవాలకు కలెక్టర్‌కు ఆహ్వానం

**ప్రజాపక్షం/గణపురం:**జయశంకర్ జిల్లా గణపురం మండలం కేంద్రం లోని ప్రసిద్ధిగాంచిన చారిత్రక సంపద కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్లలో ఈ నెల 15న మహా శివరాత్రి మహోత్సవాలకు భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ,ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ లను కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో గురువారం ఆహ్వాన పత్రిక అందజేసారు. అదేవిధంగా భూపాలపల్లి డిఎస్పి అవిరి నేని సంపత్ రావు, చిట్యాల సిఐ మల్లేష్ భూపాలపల్లి సిఐ దొమ్మాటి నరేష్ కుమార్ లకు ఆహ్వాన పత్రికలు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారిని శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించి ఆశీర్వచనాలు అందజేశారు.

## కార్మిక కర్షకుల హక్కులను హరిస్తున్న బిజెపి ప్రభుత్వం



**ప్రజాపక్షం/హసన్ పర్తి :**కార్మిక కర్షక హక్కులను బిజెపి ప్రభుత్వం హరిస్తుందని సిఐటియు, ఎఐఎడబ్ల్యూయు జిల్లా ప్రధానకార్యదర్శి గుమ్మడి రాజుల రాములు, మండల కన్వీనర్ పుల్ల అశోక్ తెలిపారు.కార్మిక కర్షకుల హక్కులను బిజెపి ప్రభుత్వం హరిస్తున్నందున హసన్ పర్తి మండల కేంద్రంలోని బస్ స్టాండ్ ఆవరణలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద నుండి గ్రంథాలయం వరకు గురువారం భారీర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా రాములు,అశోక్ సంయుక్తంగా మాట్లాడుతూ వ్యవసాయ రంగాన్ని సర్వనాశనం చేసే సీడ్ బిల్లు (విత్తన బిల్లు) ముసాయిదాను, విద్యుత్ బిల్లును వెనక్కి తీసుకోవాలని, జి ఆర్ ఎ ఎం జి చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ , కార్మిక సంఘాలను అరికట్టడానికి,కార్మిక వర్గఉద్యమాన్నినియంత్రించేందుకు నాలుగు లేబర్ కోడ్‌లను కేంద్రం రూపొందించిందనీ లేబర్ కోడ్‌లను పార్లమెంటులో ఆమోదించినప్పటి నుండి దేశ కార్మికులు ఐదు భారీ సార్వత్రిక సమ్మెలను నిర్వహించగా 25 కోట్ల మంది కార్మికులు పాల్గొన్నారని తెలిపారు. ఫిబ్రవరి ఈరోజుజరిగే సార్వత్రిక సమ్మెతో పాలక వర్గానికి గట్టి సందేశం ఇవ్వాలి" అని అన్నారు. అన్ని వ్యూహాత్మక ప్రభుత్వ రంగ సంస్థలు, ప్రజా సేవలను ప్రైవేటీకరించడం, దేశీయ, విదేశీ బడా కార్పొరేట్‌లకు విక్రయించే ఎజెండాను మోడీ ప్రభుత్వం కొనసాగిస్తోందని. తద్వారా స్వదేశీ పారిశ్రామిక వృద్ధి, స్వావలంబన, ఆర్థిక వ్యవస్థను ప్రమాదంలో పడేస్తోందని విమర్శించారు.దేశంలో సగటు సామాన్యుల పరిస్థితి రోజురోజుకీ దిగజారుతుందని ఆర్థిక అసమానతలు తీవ్రంగా పెరుగుతున్నాయని వారు అన్నారు..విద్య, ఆరోగ్యం వ్యాపారీకరణతో ఆ ఖర్చులను సామాన్యులు భరించలేక పోతున్నారు" అని పేర్కొన్నారు. బిజెపి విధానాలు బడా కార్పొరేట్ శక్తులకు సంపన్నులకు అనుకూలంగా ఉంటున్నాయని దేశ సహజ వనరులను ఆదాని అంబానీలకు కట్టబెట్టేందుకు భారత కార్మిక వర్గ శ్రమను దోచడం కోసం చట్టాలలో మార్పులు తీసుకొస్తున్నారని వారు విమర్శించారు.ఈ కార్యక్రమంలో ఎఐయూడబ్ల్యూ జిల్లా కమిటీ సభ్యురాలు వేలు రజిత ,మంద సుచందర్ సిఐటియు మండల కమిటీ సభ్యులుఉడుత శ్రీవాణి, మాలోతు లలిత, బొమ్మగానివనజ,ఆనందం ప్రమీల ,రాజేశ్వరి ,పుష్ప ,వెంకట్ లక్ష్మి ,పూల ,రాణి ,పద్మ వతి చందన ప్రవీణ్ పాల్గొన్నారు.

## బలహీన వర్గాల గొంతుక కందాల శోభారాణి

### కాకతీయ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ఆచార్య రామచంద్రం



**ప్రజాపక్షం/కేయూ క్యాంపస్ :** బడుగు బలహీన వర్గాల ప్రజలగొంతు కందాలశోభారాణి అని కాకతీయ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ఆచార్య రామచంద్రం అన్నారు తెలుగు అధ్యాపకులు డాక్టర్ కందాల శోభారాణి మూడో యాది సభ తాటిపాముల రమేష్ అధ్యక్షత గురువారం విజయ గణపతి కాలనీ కేయు సెకండ్ గేట్ జరిగింది ముఖ్యఅతిథిగా పాల్గొని కేయూ రిజిస్టర్ ఆచార్య రామచంద్రం మాట్లాడుతూ సమాజంలో అట్టడుగు వర్గాల ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఒక గొంతుగా పనిచేసినటువంటి శోభారాణి లేకపోవటం అట్టడుగు ప్రజలకు తీరం లోటని అన్నారు. పాలక మండలి సభ్యులు తెలుగు అధ్యాపకులు డాక్టర్ చిర్రరాజుతెలుగు సాహిత్యము కోసం తాను చేసిన కృషి ఎనలేనిది భవిష్యత్తులో తన సాహిత్యంను కవితలను తెలుగు శాఖ కాకతీయ విశ్వవిద్యాలయం ముద్రిస్తుందని అన్నారు. డాక్టర్ .తిరునహరి శేషు మాట్లాడుతూ సమాజంలో పేదల హక్కుల కోసం నిరంతరం తన గొంతుకను వినిపించిన శోభారాణి ప్రస్తుత దేశ,రాష్ట్ర, పరిస్థితులలో శోభారాణి లేని లోటు ఆవుపడుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఆది రెడ్డి, డాక్టర్ శ్రీధర్ లోద్,డాక్టర్ హరికుమార్, డాక్టర్ గడ్డం కృష్ణ, డాక్టర్ సాదు రాజేష్, డాక్టర్ మామిడాల,లింగయ్య,డాక్టర్ బ్రహ్మం,డాక్టక్.వై రాంబాబు.డాక్టర్ రమేష్ నాయక్, ప్రిన్సిపల్ లక్ష్మి ప్రసాద్,డాక్టర్ అరూరి రంజిత్, డాక్టర్ నరేందర్ నాయక్, పీ.రాజేందర్ రెడ్డి,భరత్ బచావో నుంచి వెంగల్ రెడ్డి, సిద్ధూజు,రాంబ్రంభం, ఓం బ్రహ్మం, తాటిపాముల కౌశిక్,కందాల రమాదేవి, శ్రీనివాస్, సమత, జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## సమ్మెలో పాలొన్న వారందరికీ అభినందనలు

### బికెయంయు జాతీయ కార్యవర్గ సభ్యుడు వెంకట్రాములు

**ప్రజాపక్షం/ వరంగల్ :** కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక కర్షక ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ కేంద్ర కార్మిక సంఘాలు, రైతు వ్యవసాయ కార్మిక సంఘాలు గురువారం ఇచ్చిన సార్వత్రిక సమ్మెలో గల్లీ నుండి ఢిల్లీ వరకు కోట్లాదిమంది కార్మికులు కర్షకులు శ్రమజీవులు పాల్గొని జయప్రదం చేసిన వారందరికి భారతీయ ఖేత్ మజ్దూర్ యూనియన్ జాతీయ కార్యవర్గ సభ్యుడు తాటిపాముల వెంకట్రాములు అభినందనలు తెలిపారు. కార్మికులను బానిసలుగా చేసే, సంఘటిత, అసంఘటితరంగ కార్మిక హక్కులు కాలరాసే నాలుగు లేబర్ కోడ్స్ రద్దుచేసి గతంలోని కార్మిక చట్టాలను అమలు చేయాలని, కోట్లాది మంది రైతు కూలీల పొట్ట కొట్టే విబిజి రామ్ జీ చట్టం రద్దుచేసి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్ధరించి, 200 రోజులు పనులు కలిగించి రోజుకు రూ.700 కూలీ ఇవ్వాలని, జాతీయ విత్తన చట్టం రద్దు చేయాలని, విద్యుత్ సవరణ చట్టం రద్దు చేయాలని, రైతు పండించిన అన్ని పంటలకు గిట్టుబాటు ధరలు కలిపించాలని, కార్మికులకు కనీస వేతనం రూ. 26,000 చెల్లించాలని, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలని, కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ ఉద్యోగుల రెగ్యులరైజ్ చేయాలని తదితర డిమాండ్స్ సాధనకై దేశవ్యాప్తంగా సార్వత్రిక సమ్మెకు పిలుపునివ్వగా కోట్లాది మంది సమ్మెలో, నిరసన ప్రదర్శనలలో పాల్గొని సమ్మెను సంపూర్ణంగా జయప్రదం చేశారన్నారు. రానున్న కాలంలో పోరాటాలను మరింత ఉధృతంగా నిర్వహించేందుకు సమాయత్తం కావాలని పిలుపునిచ్చారు.

## ఉత్సవమూర్తుల తెప్పోత్సవం వేడుకలకు ఏర్పాట్లు

**ప్రజాపక్షం/కాళేశ్వరం:**జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన కాళేశ్వరంలో మహాశివరాత్రి సందర్భంగా సరస్వతి పుష్కర ఘాట్ వద్ద త్రివేణి సంగమ తీరంలో తెప్పోత్సవం వేడుకలు నిర్వహించేందుకు ఆలయ అధికారుల ఆధ్వర్యంలో ఏర్పాట్లు కొనసాగుతున్నాయి. 60 డ్రమ్ములు ఉపయోగించి ఏర్పాటు చేసిన హంసవాహనంపై ఉత్సవమూర్తులతో పాటు సుమారు 30 మంది కూర్చుండే విధంగా త్రివేణి సంగమ తీరంలో మోటార్ బోటుతో విహరించేటట్లు ఏర్పాట్లు చేస్తున్నారు.

## మహాశివరాత్రికి రేవూరిని ఆహ్వానించిన ఆలయ కమిటీ సభ్యులు

**ప్రజాపక్షం/ఆత్మకూరు :** ఆత్మకూరు మండలం కటాక్షపూర్ గ్రామంలోని పురాతన కోటగుళ్ల శివాలయంలో ఆదివారం ఘనంగా జరగనున్న మహాశివరాత్రి ఉత్సవాలకు స్థానిక ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, ఎంపీ కడియం కావ్య,డిసిసి అధ్యక్షులు, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామిరెడ్డి, లను గ్రామ సర్పంచ్ షబానాగపూర్ ఆధ్వర్యంలో శివాలయ కమిటీ సభ్యులు గురువారం ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ సందర్భంగా శివాలయ కమిటీ చైర్మన్ మత్తె వెంకటేష్, సభ్యులు బుక్యా రమేష్, కంది బిక్షపతి, ఒన్నాల ప్రసాంత్, తదితరులు పాల్గొని ఎమ్మెల్యేను ఆహ్వానించారు.

## ఒత్తిడి నిర్వహణపై అవగాహన సదస్సు

**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** గ్రేటర్ వైశ్య బిజినెస్ లీడర్స్ కాకతీయ చాప్టర్ ఆధ్వర్యంలో హనుమకొండ కుమార్ పల్లి లోని వారాహి హోటల్ లో జరిగిన సమావేశంలో ప్రముఖ మానసిక వైద్యుడు డాక్టర్ జి. రవిచంద్ర ఒత్తిడిని ఎలా జయించాలి అనే అంశంపై సభ్యులకు వివరణాత్మక అవగాహన కల్పించారు.ఆధునిక జీవితంలో ఒత్తిడి సాధారణం, కానీ సరైన వ్యూహాలతో దాన్ని సమర్థవంతంగా నిర్వహించవచ్చుఅని పేర్కొన్నారు. ఈ సెషన్‌లో ప్రాక్టికల్ టిప్స్, మెడిటేషన్ మెలుకువలు, జీవనశైలి మార్పులు చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమం బిజినెస్ లీడర్స్ మధ్య మానసిక ఆరోగ్య అవగాహనను పెంచడంలో ముఖ్య పాత్ర పోషించింది.ఈ సందర్భంగా 2026 సంవత్సరానికి చెందిన నూతన డైరీ ని చాప్టర్ చైర్మన్ ప్రభూ కిరణ్, వైస్ చైర్మన్ బొడ్ల రవీంద్రనాథ్, కీర్తి హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ ముక్క దిలీప్, న్యూరో ఫిజీషియన్ డాక్టర్ బి అరవింద్, జివిబిఎస్ సభ్యులు రమేష్,సందీప్, రతీష్ పాల్గొన్నారు.

## ఘనంగా మహా శివరాత్రి ఉత్సవాల నిర్వహణ

**ప్రజాపక్షం/వెంకటాపూర్ :**రామప్ప శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయం లో మహా శివరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని, ఆధ్యాత్మిక శోభ ఉట్టిపడేలా ఆలయాన్ని సుందరీకరించాలని, భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు.గురువారం వెంకటాపూర్ మండలం పాలంపేట రామప్ప శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో జరిగే మహా శివరాత్రి ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహాశివరాత్రి పర్వదినాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించాలని వచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయాలని ఆలయ ప్రాంగణంలో పారిశుద్ధ్య పనులు నిర్వహించాలని, త్రాగునీరు సౌకర్యం కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చూడాలని విద్యుత్ లైట్స్ ఏర్పాటు చేయాలని ఆలయ ప్రాంగణంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ సి హెచ్ మహేందర్ జి,ఆర్డీఓ వెంకటేష్ ఆలయ ఈవో ఇతర అధికారులుపాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల పత్రాలు అందజేత



**ప్రజాపక్షం/కాటారం;**మండలంలోని ఇబ్రహీంపల్లి గ్రామ పంచాయితీలో ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు సర్పంచ్ దబ్బెట సరోజన రాజేష్ గురువారం లబ్దిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను అందించారుఈ సందర్భంగా సర్పంచ్ సరోజన రాజేష్ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులకు నేరుగా వారి ఖాతాల్లోనే నిర్మాణానికి అయ్యే నిధులు జమ చేస్తుందని అన్నారు.ఎప్పటికప్పుడు నిర్మాణ పురోగతి పనుల ఫోటోలను ఆన్లైన్ ద్వారా అప్‌లోడ్ చేయడం ద్వారా బిల్లులు విడుదలకు అవకావం ఉంటుందని లబ్దిదారులు త్వరగా ఇంటి నిర్మాణ పనులు పూర్తి చేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉప స్పంచ్ శంకరయ్య,వార్డు సభ్యులు మంతెన చిరంజీవి,మొండి,రాకేష్,కుడుదుల సమ్మక్క,సనా సుల్తానా,కోరుకొప్పుల జిలేష్,స్వప్న,ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఎండి చాంద్,చీటి శైలజ,పెరక బాపు,మంతెన పున్నం,సీనియర్ కాంగ్రెస్ నాయకులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ప్రజలకు మెరుగైన వైద్య సేవలు

**ప్రజాపక్షం/ములుగు:**ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ గోపాల్‌రావు అన్నారు. గురువారం ఆయన రాయినిగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని, రామచంద్రాపురం ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్య సిబ్బంది అందుబాటులో లేనందున ఆగ్రహం వ్యక్తం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్యారోగ్యశాఖ సిబ్బంది సమయపాలన పాటించాలని, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని లేనియెడల వారిపై శాఖాపరమైన చర్యలు ఉంటాయని వివరించారు. పందికుంట గ్రామ సర్పంచ్ నాగిడి రమణారెడ్డి, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఒసిటి నూతన కమిటీకి మాజీ ఎమ్మెల్యే శుభాకాంక్షలు

**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:**వరంగల్ నగరంలోని 19వ డివిజన్‌లో ఓసిటి నూతన కమిటీ అధ్యక్షుడిగా చంద్రశేఖర్, కార్యదర్శిగా గుబ్బల శ్రీనివాస్ రెడ్డి ఎన్నికైన సందర్భంగా గ్రేటర్ వరంగల్ తొలి మేయర్, వరంగల్ తూర్పు మాజీ ఎంఎల్‌ఏ నన్నపనేని నరేందర్ హాజరై నూతన కమిటీ సభ్యులను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నన్నపనేని నరేందర్ మాట్లాడుతూ ఓసిటి కమిటీ ప్రజాసేవలో ముందుండి పనిచేస్తూ పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేయాలని ఆకాంక్షించారు. నూతన బాధ్యతలు స్వీకరించిన కమిటీ సభ్యులు విజయవంతంగా పనిచేసి ప్రజల మన్ననలు పొందాలని శుభాకాంక్షలు తెలిపారు.

## వివాహ వేడుకకు హాజరైన కాకులమర్రి దంపతులు

**ప్రజాపక్షం/మంగపేట:**మండలంలో కత్తిగూడెం గ్రామానికి చెందిన బిఆర్‌ఎస్ పార్టీ సోషల్ మీడియా ఇంచార్జ్ గంధం కిషోర్ కావ్య వివాహ వేడుక జరుగగా గురువారం ములుగు జిల్లా బిఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు ఏటూరునాగారం మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ కాకులమర్రి శ్రీలత దంపతులు హాజరై నవ దంపతులను ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో తాటి కృష్ణ సొసైటీ మాజీ చైర్మన్ తోట రమేష్, కాకులమర్రి ప్రదీప్ రావు, చిట్టిమల్ల సమ్మయ్య, యలవర్తి శ్రీనివాసరావు, పూజారి శ్రీనివాస్, బిఆర్‌ఎస్ పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# ఇస్లాంపూర్ యాకయ్య సేవలు అభినందనీయం

**ప్రజాపక్ష/తొర్రూరు :** మండలంలోని అమ్మాపురం గ్రామానికి చెందిన కిన్నెర ఇస్లాంపూర్ యాకయ్య కొమురమ్మ దంపతులు తన సొంత ఖర్చులతో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు నాలుగు సీసీ కెమెరాలను అందించడంతో పాటు పలు సేవా కార్యక్రమాలను చేపట్టడం అభినందనీయమని గ్రామ సర్పంచ్ ముద్దం సునీతావీరారెడ్డి అన్నారు. గురువారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో సర్పంచ్ ముద్దం సునీతావీరారెడ్డి, బేడ బుడగ జంగాల సంఘం నాయకుల చేతుల మీదుగా కిన్నెర ఇస్లాంపూర్ యాకయ్య కొమురమ్మ దంపతులు పాఠశాలకు రక్షణగా ఉండేందుకు నాలుగు సీసీ కెమెరాలను పాఠశాల హెచ్ఎం తుమ్మ వెంకటేశ్వర్లుకు అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ సునీతా వీరారెడ్డి మాట్లాడుతూ పాఠశాలలో రాత్రి సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటలు జరగకుండా, పాఠశాలలో విలువైన వస్తువులు దొంగల బారి నుండి కాపాడటానికి ఇస్లాంపూర్ యాకయ్య కొమురమ్మ దంపతులు ముందుకువచ్చి సీసీ కెమెరాలను అందించడం సంతోషకరమన్నారు. అనంతరం ఇస్లాంపూర్ యాకయ్య కొమురమ్మ దంపతులు మాట్లాడుతూ తాను చదువుకున్న బడికి తన చేతుల మీదుగా పలు విధాలుగా సేవ చేసే భాగ్యం కలగడం ఆనందంగా ఉందన్నారు. మన ఊరు బడిని మనం బాగు చేసుకోవాలనే ఆలోచనతో తనవంతుగా పాఠశాలలో పలు సేవా కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. ప్రభుత్వ బడుల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి దాతలు ముందుకు వచ్చి ఆదర్శంగా నిలువాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు ఉంటారని అన్నారు. అనంతరం వారిని సన్మానించారు. ఉప సర్పంచ్ సిరిపాటి విశాల్, పాఠశాల హెచ్ఎం తుమ్మ వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు సారయ్య, పాఠశాల విద్యార్థులు,నాయకులు, కుల పెద్దమనుషులు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

# దేశవ్యాప్త సమ్మెలో గూడూరులో వామపక్షాల నిరసన




**ప్రజాపక్షం/గూడూరు;**దేశవ్యాప్తంగా జరుగుతున్న కార్మికుల సమ్మెలో భాగంగా గూడూరు మండల కేంద్రంలో వామపక్ష కమ్యూనిస్టు పార్టీలు సిఐటియు ఆధ్వర్యంలోఅంగన్వాడి ఆశ వర్కర్లు వీవోలు జీపి వర్కర్లు తదితర సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈసందర్బంగా ఆంగడిసెంటర్‌లో సిఐటియు మండల కన్వీనర్ నాన్నబాల పురుషోత్తం అధ్యక్షతన సమావేశం నిర్వహించారు.ఈసమావేశంలో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నరేంద్రమోడి అవలబిస్తున్న కార్మిక రైతు వ్యతిరేక విధానాలపై నాయకలు తీవ్రంగా విమర్శించారు.అనందరం అంగడి సెంటర్ నుంచి అంబేద్కర్ సెంటర్ వరకు భారీ ర్యాతి నిర్వహించి మానవహారం చేపట్టారు.ఈసందర్బంగా సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసి జిల్లా నాయకలు బండారి ఐలయ్య ఎంసిపిఐ (యూ) జిల్లా సహాయ కార్యదర్శి నూకల ఉపేందర్ మాట్లాడుతూ కార్మికులు ఎన్నె సంవత్సరాల పోరాటాలతో సాధింకున్న 44 కార్మిక చట్టాలను నాలుగు తేబర్ కోట్లుగా విభజించి కార్మిక హక్కులను కాలరాస్తున్నారని ఆరోపించారు.సిపిఐ (ఎంఎల్)న్యూడెమోక్రసి నాయకలు గజిలింగన్న కోట్టం అచ్చయ్య కాడబోయిన నర్సయ్య ఎంసిపిఐ(యూ) నాయకులు మండల కార్యదర్శి బంధాల వీరస్వామి ఈసం రామయ్య కటకం బుచ్చిరామయ్య గుండగాని సత్తయ్య సిపిఎం పార్టీనాయకలు నక్క సైదులు చారి అడ్డూరి వెంకన్న అంగన్వాడి వర్కర్లు జక్కుల మంగమ్మ పెనుక భారతి ఆశా వర్కర్ల లు తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక వ్యతిరేక చట్టాలను విరమించుకోవాలి

**ప్రజాపక్షం/గోవిందరావుపేట:**కార్మిక ప్రజావ్యతిరేక చట్టాలను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని సిఐటియు ములుగు జిల్లా సహాయ కార్యదర్శి సోమ మల్లారెడ్డి డిమాండ్ చేశారు గురువారం జాతీయ కార్మిక సంఘాల పిలుపుమేరకు గోవిందరావుపేట మండల కేంద్రంలో సిఐటియు మండల అధ్యక్షుడు జిట్టబోయిన రమేష్ అధ్యక్షతన ఆశ అంగన్వాడి గ్రామ పంచాయతీ బిల్డింగ్ వర్కర్స్ హమాలి రైతు వ్యవసాయ కార్మికులు సంయుక్తంగా తాసిల్దార్ కార్యలయం ముందు భారీ నిరసన తెలిపారు ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు ఈ సందర్భంగా లాసిల్దార్ సృజన్ కుమార్ కు వినతి పత్రం అందించారు అనంతరం కార్మికులను ఉద్దేశించి మల్లారెడ్డి మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం 29 కార్మిక చట్టాలనురద్దు చేసి నాలుగు లేబర్ కోడ్స్ తెచ్చి కార్మిక హక్కుల్ని కాల రాసిందని ఆయన ఆరోపించారు రోజుకు 178 రూపాయలతో కార్మికుడు కనీస వేతనంగా నిర్ణయించడం ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానానికి నిదర్శమని ఆయన విమర్శించారు మంత్రులు ఎమ్మెలేలు లక్షలాది రూపాయల వేతనం తీసుకుంటూ కార్మికుడికి కనీస వేతన చట్టం ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు కార్పొరేట్ సంస్థలకు యజమాన్యాలకు కొమ్ముకాస్తూ కార్మికులకు సమ్మె చేసి హక్కు సంఘం పెట్టుకునే హక్కులేదని చట్టం చేయడం ప్రభుత్వ దివాలా కోరుతనానికి నిదర్శనమని మండిపడ్డారు అంతేకాకుండా వ్యవసాయ కూలీల ఉపాధిని దెబ్బతీయడం కోసం ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేశారని ఎల్ఐసి లోకి 100శాతం విదేశీ పెట్టుబడలను ఆహ్వానించి దేశ అర్థిక వ్యవస్థకి తీరని నష్టం చేస్తున్నరని ఆరోపించారు విద్యుత్ సవరణ చట్టం తీసుకువచ్చి కార్పొరేట్లకు విద్యుత్ రంగాన్ని అప్పగించి డిజిటల్ మీటర్లు పెట్టి వినియోగదారులపై భారం మోపడం కోసం కుట్ర జరుగుతున్నదని అన్నారు రైతు సంఘం జిల్లా కార్యదర్శి పోదిల చిట్టిబాబు గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి గొంది రాజేష్ కొట్టె కృష్ణారావు మహిళా సంఘం మండల నాయకురాలు రాజేశ్వరి సువర్ణ సిఐటియు మండల కమిటీ నాయకులు పద్మారాణి ఎస్ భాగ్యమ్మ సిహెచ్ అరుంధతి సిహెచ్ దీప ఏ ధనలక్ష్మి సిహెచ్ పద్మ బత్తుల రమణమ్మ సుబద్ర గరుగు ఐలయ్య దుస్సా సతీష్ నూకల కృష్ణ గరుగు అయిలయ్య సమ్మక్క ఓదేలు తహరుద్దీన్ అబ్బాస్ రైతు సంఘం మండల కమిటీ నాయకులు గుండు రామస్వామి ఐలయ్య పాల్గొన్నారు.

# కార్మిక రైతు వ్యతిరేక చట్టాలను ఉపసంహరించుకోవాలని భారీ ప్రదర్శన

**ప్రజాపక్ష/ఖిలా వరంగల్:**కార్మిక రైతు వ్యతిరేక చట్టాలను ఉపసంహరించుకోవాలని వరంగల్ రైల్వే స్టేషన్ నుండి చౌరస్తా వరకు ఆల్ ట్రేడ్ యూనియన్స్ ఆధ్వర్యంలో గురువారం భారీ ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆల్ ట్రేడ్ యూనియన్స్ ఆధ్వర్యంలో ఐఎఫ్‌టియూ జిల్లా అధ్యక్షుడు గంగుల దయాకర్ అధ్యక్షతన నాయకులు ఐఎన్‌టియూసి జిల్లా అధ్యక్షులు పాశం రవి ఏఐటియూసి జిల్లా ప్రధాన కార్యదర్శి గన్నార రమేష్, ఏఐటియూసి జిల్లా ప్రధాన కార్యదర్శి ముక్కెర రామస్వామి, సిఐటియూ రాష్ట్ర కోశాధికారి వంగూరు రాములు, బిఆర్‌ఎస్ నాయకులు మాజీ ఎంఎల్‌ఏ నన్నపనేని నరేందర్, ఏటియూసి అక్కనపల్లి యాదగిరి, ఎస్కేఎం(సంయుక్త కిసాన్ మోర్చా) రాచర్ల బాలరాజు, సోమిరెడ్డి శ్రీనివాస్, బికేఎంయూ రాష్ట్ర అధ్యక్షుడు టి వెంకటరాములు పాల్గొని దేశవ్యాప్తం సమ్మెను విజయవంతం చేస్తూ వరంగల్ రైల్వే స్టేషన్ నుండి చౌరస్తా వరకు మహా ర్యాలీ నిర్వహిస్తూ వారు మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వ కార్మిక రైతు వ్యతిరేక విధానాలను అవలంభిస్తుందని బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్దయెత్తున నినాదాలు చేస్తూ మాట్లాడుతూ 100 సంవత్సరాల క్రితం బ్రిటిష్ పరిపాలనకు వ్యతిరేకంగా కార్మిక హక్కులనుద కాపాడుకొనుట కోసం ఎంతో పోరాడి ప్రాణ త్యాగాలు చేసి సాధించుకున్న కార్మిక హక్కులను కాలరాస్తూ యజమానులకు పెట్టుబడుదారులకు కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా 29 కార్మిక చట్టాలను రద్దు చేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకొచ్చింది. భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిన 78 సంతవ్సరాల తర్వాత కూడా రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులకు నేడు ముప్పు వాటిల్లిందని కార్పొరేట్ల ప్రయోజనాల కోసం నాలుగు లేబర్ కోడ్‌లను అమలుకు తెస్తున్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి షేక్ భాష్మియా, సిపిఎం జిల్లా కార్యదర్శి సిహెచ్ రంగయ్య, ఎంసిపిఐయూ నగర కార్యదర్శి సిహెచ్ రంగయ్య, ఎంసిపిఐయూ నగర కార్యదర్శి మాలోత్ సాగర్, సిఐటియూ జిల్లా కార్యదర్శి ఆరూర్ కుమార్, ఏఐటియూసి రాష్ట్ర గౌరవ అధ్యక్షులు నర్రా ప్రతాప్, సుంచు జగదీశ్వర్, ఎండి మోహబూబ్ పాషా, తాటికాయల రత్నం, ఎండి బషీర్, ఏఐటియూసి దండు లక్ష్మణ్, ఎండి యాకూబ్ సతీష్, జన్ను ప్రకాష్, ఇనుముల శ్రీనివాస్, బిఆర్‌టియూ నుండి దిడ్డి కుమారస్వామి, మార్కెట్ మాజీ చైర్మన్ టి రమేష్ బాబు, ఎస్ఎం నుండి మండల యుగంధర్, సుదమల్ల భాస్కర్, ఐద్వా సంఘం జిల్లా నాయకురాలు నలిగింటి రత్నమాల, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదరిశ యారా ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

## రైతుల కోసం పని చేయడమే ప్రభుత్వ లక్ష్యం

### సబ్ స్టేషన్ ప్రారంబోత్సవంలో ఎంఎల్ఏ దొంతి మాధవరెడ్డి

**ప్రజాపక్షం/ నల్లబెల్లి :**రాష్ట్రంలో రైతుల కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని నర్సంపేట ఎంఎల్ఏ దొంతి మాధవరెడ్డి అన్నారు . గురువారం వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలంలోని కొండాపూర్ గ్రామంలో నూతన విధ్యుత్తు సబ్ స్టేషన్ ప్రారంబించి రైతులతో మాట్లాడారు . ఈసందర్బంగా గ్రామ సర్పంచు అబ్బరబోయిన లలితసురేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎంఎల్ఏ దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ గిరిజన రైతులకు నాణ్యమైన విధ్యుత్తు అందించి వ్యవసాయ రంగాన్ని అదుకోనుటకు విద్యుత్తు కొరత లేకుండా చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు పోతుందని చెప్పారు . పోడు భూములకు హక్కు పత్రాలు అందించిన ఘనత నాటి కాంగ్రేస్ ప్రభుత్వనికే దక్కుతుందని గిరిజన రైతులకు పోడు భూములపై హక్కులు కల్పించి అటవీ శాఖ అధికారులతో ఇబ్బందులు లేకుండా చేశామన్నారు . ఈ కార్యక్రమంలో నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ పాలాయి శ్రీనివాస్ ,కాంగ్రేస్ మండల పార్టీ అధ్యక్షుడు చిట్యాల తిరుపతిరెడ్డి ,సర్పంచులు ఇస్తారి శేఖర్‌గౌడ్ ,పోశాలు ,తహసిల్దార్ కృష్ణ ,కాంగ్రేస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు .

## దుర్గమ్మ గుడి అభివృద్ధి పనులను పరిశీలించిన శ్రీనివాస్‌రెడ్డి

**ప్రజాపక్షం/రాయపర్తి:**మండలంలని జేతురాం తండ గ్రామ పంచాయతీ పరిధిలోని విద్యానగర్ తండాలోని దుర్గమ్మ గుడికి ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఒక లక్ష యాభై వేల రూపాయలతో చేపట్టిన అభివృద్ధి పనులు ప్రహారీ గోడ, టైల్స్ పనులను గురువారం ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు గజవెల్లి ప్రసాద్, సంకినేని ఎల్లస్వామి, నేతావత్ మన్సుర్, నేతావత్ బాద్రు, జాటోత్ శ్రీను, జాటోత్ రమేష్, నేతవత్ భీమ్లా, రవి, వెంకన్న, ప్రవీణ్, వెంకన్న, చిన్న వెంకన్న, సోమన్న, రాజేష్, రామోజీ, మురళి, లచ్చిరాం, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికలలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజల ఓటు

**ప్రజాపక్షం/నర్సంపేట:** మున్సిపాలిటీ ఎన్నికలలో ప్రజలు ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఓటువేశారని బిఆర్‌ఎస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. నర్సంపేట పట్టణంలో మున్సిపాలిటి ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులు, ఏజెంట్ లతో సమావేశం గురువారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీ ఎన్నికలలో ఓటు హక్కు వినియోగించుకున్నా ప్రజలందరికి కృతజ్ఞతలు తెలిపారు. మున్సిపాలిటీ ఎన్నికలలో ప్రజలు ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఓటువేశారని, ఈ ఎన్నికలలో ప్రభుత్వ వ్యతిరేకత స్పష్టంగా కనిపించిందని, నేడు( శుక్రవారం) ఎన్నికల కౌంటింగ్ జరుగుతుందని, కావున అభ్యర్థులు, ఏజెంట్లు నిర్ణిత సమయానికి కౌంటింగ్ కేంద్రానికి చేరుకోవాలన్నారు. లెక్కింపు వద్ద అభ్యర్థులు, ఏజెంట్లు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ రాష్ట్ర మాజీ డైరెక్టర్ రాయిడి రవీందర్‌రెడ్డి, నియోజకవర్గ కోఆర్డినేటర్ తక్కళ్లపల్లి రవీందర్‌రావు, పట్టణ పార్టీ అధ్యక్షుడు నాగెల్లి వెంకటనారాయణ, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ మునిగాల వెంకట్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు నామాల సత్యనారాయణ, క్లస్టర్ బాధ్యులు, మాజీ ఎంపీపీ, జిల్లా నాయకులు, 30 వార్డుల బిఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థులు పాల్గొన్నారు ..

## లక్ష్మీనృసింహస్వామి సేవలో ఎన్నికల అబ్జర్వర్

**ప్రజాపక్షం/మంగపేట:**మండలంలో ప్రసిద్ధి చెందిన పుణ్య క్షేత్రం మల్లూరు హేమచలంలో వెలసిన శ్రీ లక్ష్మి నృసింహ స్వామి ఆలయం గురువారం ఆలయానికి వరంగల్ జిల్లా నర్సపేట వర్ధన్నపేట ఏఏఓ/ఎలక్షన్ ఎక్సపెన్డిచర్ అబ్జర్వర్ డి.వీరరెడ్డి కుటుంబ సమేతంగా శ్రీ లక్ష్మి నృసింహ స్వామి చెంచు లక్ష్మి ఆదిలక్ష్మి అమ్మవార్లను దర్శించుకున్నారు. తరువాత వారి పేరు మీద అర్చన చేసి స్వామి వారి విశిష్టత వివరించి ఆశీర్వచనం చేసి తీర్థప్రసాదాలు శేష వస్త్రలు వీరారెడ్డి దంపతులకు ఆలయ అర్చకులు అందచేసారు.

## ఎస్ఎస్‌సి ఓరియెంటేషన్ ప్రోగ్రాం




ప్రజాపక్షం/ఖిలా వరంగల్:వరంగల్ జిల్లా రంగంపేట్ ప్రాంతంలోని భద్రకాళి దేవాలయం సమీపంలో గల కీర్తి గార్డెన్స్ నందు పదవ తరగతి విద్యార్థులకు ఓరియంటేషన్ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు వడుప్సా డివిజన్ అధ్యక్షులు బొల్లం కనుకయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ముఖ్య అతిథిగా వరంగల్ జిల్లా విద్యాశాఖాధికారి బి రంగయ్య నాయుడు మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులలో పరీక్షల పట్ల ఉన్న భయాన్ని పోగొట్టేందుకు, పరీక్షలకు ఎలా సన్నద్ధం కావాలో తెలియదానికి ఇలాంటి కార్యక్రమాలు చక్కగా ఉపయోగపడుతాయని గురువారం వడుప్సా(ట్రస్మా) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఓరియంటేషన్ ప్రోగ్రామ్ చాలా అభినందనీయమని ఇందులో పాల్గొన్న ప్రతీ విద్యార్థికి ఇది ఎంతో అవసరమని తెలిపారు. పరీక్షలు రాయబోయే విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. అతిథులుగా డిఎస్ఓ సుజన్ తేజ, డిసిఈబి సెక్రటరీ కృష్ణమూర్తి, ట్రస్మా రాష్ట్ర కార్యదర్శి ఎన్ రమేష్ రావు మాట్లాడుతూ ఏర్పాటుచేసిన ఓరియంటేషన్ కార్యక్రమాన్ని అవగాహన చేసుకొని ఎస్‌సి ఈఆర్‌టి ట్రైనర్స్ చెప్పిన ప్రతి విషయాన్ని అర్థం చేసుకొని చదవాలని సూచించారు. స్టేట్ అడ్వైజర్ భూపాల్ రావు, జిల్లా అధ్యక్షులు చల్లా నాగార్జున రెడ్డి, కార్యదర్శి బి వెంకటేశ్వర్లు, కోశాధికారి డి రామ్మూర్తి, డివిజన్ కార్యదర్శి, జన్ను, విలియమ్స్, కోశాధికారి, బి సుధీర్, చీఫ్ అడ్వైజర్ ఎస్ సుధాకర్, అడ్వైజర్ విద్యాసాగర్, అకాడమిక్ కన్వీనర్ అశోక్, ఉపాధ్యక్షులు రాజు, జాయింట్ సెక్రటరీ ఎండి నసీర్, లీగల్ అడ్వైజర్ ఎండి ఉస్మాన్, ప్రొఫెషనల్ కన్వీనర్ మాధవి, స్పోర్ట్స్ కన్వీనర్, ఎండి ఖలీల్, మీడియా కన్వీనర్ వెంకటేశ్వర్ రెడ్డి, ఈసి మెంబర్స్ సామల శశిధర్ రెడ్డి, ఎండి ఇనాయత్, బి అవినాష్, ఎస్ మురళి, ఎండి గౌస్, రాజేందర్, సమీర్, వివిధ పాఠశాలల విద్యార్థులు సుమారు 12 వందల మంది పాల్గొన్నారు.

చింతలపల్లి రైల్వే గేటు 3 రోజులు బంద్

## 15వ తేదీ వరకు మరమ్మతులు

ప్రజాపక్షం /సంగెం: మండలంలోని చింతలపల్లి ఎలుగూర్ రైల్వే స్టేషన్ల మధ్య ఉన్న లెవల్ క్రాసింగ్ నంబర్ 67 (చింతలపల్లి రైల్వే గేటు)ను మూడు రోజుల పాటు మూసివేస్తున్నట్లు రైల్వే శాఖ సీనియర్ సెక్షన్ ఇంజినీర్ (వరంగల్) గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.రైల్వే ట్రాక్ అత్యవసర మరమ్మతుల (హెవీ రిపేర్స్) కారణంగా ఈ నెల 13వ తేదీ (శుక్రవారం) నుంచి 15వ తేదీ వరకు గేటు పూర్తిగా మూసి ఉంచుతామని పేర్కొన్నారు. ఈ మార్గంలో ప్రయాణించే వాహనదారులు, ప్రజలు అంతరాయాన్ని గమనించి.. ఎల్.సి. నంబర్ 66 (ఎలిసిపనం.66) మీదుగా రాకపోకలు సాగించాలని సూచించారు. మరమ్మతులు పూర్తయిన వెంటనే యథావిధిగా గేటు తెరుస్తామని స్పష్టం చేశారు. ఈ మేరకు రెవెన్యూ, ఆర్‌టిసి, పోలీసు అధికారులకు, చింతలపల్లి సర్పంచ్‌కు సమాచారం అందించినట్లు తెలిపారు.

# మహాశివరాత్రికి ముస్తాబైన శివాలయం

ప్రజాపక్షం/గూడూరు;కాకతీయుల కాలం నాటి సనాతన శివలయం మహాశివరాత్రి సందర్భంగా ముస్తాబయ్యాయి.ఆదివారం నాడు జరిగే మహాశివరాత్రి కి గూడూరు శివలయం అలంకరణతో కళాకళలాడుతుంది.శివభక్తులు కోలాహలం ఓంకారానాదం ఓం నమశివాయ భక్తుల స్వరాలతో శివలయం మార్మోగనున్నాయి.ప్రతి సంవత్సరలాగానే ఈ ఏడాదీ కూడా మహాశివరాత్రి ఈపర్వదినం రావడం శివభక్తులకు ప్రజలకు సమాజానికి ఈపర్వం ఓంతో మేలు జరిగే అవకాశం ఉందని వేద పండితులు చెబుతున్నారు. మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం కేంద్రంలోని కాకతీయుల కాలం నాటి సనాతన శివాలయంలో నేటి నుండి మూడు రోజుల పాటు మహాశివరాత్రి వేడుకలు అంగరంగవైభవంగా జరుగుతాయి.ఈనెల15న మహాశివరాత్రి సందర్భంగా శివపార్వతి కళ్యాణ మహోత్సవం గూడూరు మండల కేంద్రం లోని సనాతన శివాలయంలో మహాశివరాత్రి వేడుకలు అంగరంగవైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ చైర్మన్ ఏపూరు రవీందర్‌రెడ్డి సునీత కోమ్మాలునాయక్ పింగిలి శ్రీనివాస్ తెలిపారు.కాకతీయుల కాలం నాటి స్థానిక సనాతన శివాలయంలో మహాశివరాత్రి వేడుకలు నిర్వహణకు ఏర్పాటు పూర్తి చేసారు.నెడు సుప్రభాత సేవతో కార్యక్రమాలను ప్రారంభించి శివలింగానికీ అభిషేకాలు మహాగణపతి పూజ ప్రత్యేక హోమాలు వర్ధిని సందర్శన భజనలు నిర్వహించనున్నారు.14న ప్రత్యేక అభిషేకాలు రుద్రహోమం నవగ్రహహోమం మహానైవేద్యం హారతుతో కార్యక్రమాలు ముగిస్తారు.15న మహాశివరాత్రి రోజు భక్తులు దర్శనం రుద్రాభిషేకం నిర్వహించి పూజలు హోమాలు శివపార్వతు కళ్యాణోత్సవాన్ని కన్నుల పండుగగా నిర్వహించనున్నారు.కార్యక్రమాల్లో పాల్గొనే భక్తులు పెద్దెత్తున పాల్గోని విజయవంతం చేయాలని ఆలయ కమిటి వారు తెలిపారు.

# కార్పొరేట్ల కోసమే కార్మిక చట్టాల రద్దు



ప్రజాపక్షం/వాజేడు:వాజేడు మండల కేంద్రం లో సీఐటీయూ ఆధ్వర్యంలో గురువారం జరిగిన సమ్మె లో రఘుపతిరావు మాట్లాడుతూ, కేంద్రం లోని బీజేపీ ప్రభుత్వం కార్మిక చట్టాలను మార్చి కార్మికుల శ్రమను దోచుకొని అదాని అంబానీలకు పెద్ద పెద్ద కార్పొరేట్ కంపెనీలకు సంపద పోగుచేసేకునేందుకు చట్టాలను రద్దు చేసిన లేబర్ కోడ్స్ తీసుకు వచ్చారని, సమ్మెలు, సంఘాలు పెట్టుకోకుండా రానున్న కాలం లో కార్మికుల పై నిర్బంధాలు పెరిగే అవకాశం ఉందని మాట్లాడుతూ అన్నారు. పేదల ఉపాధి చేసుకునే ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేసిన విబిజి రామ్ జి బిల్లు తెచ్చారని, రానున్న కాలం లో ఉపాధి లేకుంట చేసేందుకే ఈ చర్యలు తీసుకుంటున్నారని వారు అన్నారు. వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేసేందుకు నల్ల చట్టాలను మోడీ తీసుకు వచ్చారని పెద్ద మధ్యతరగతి ప్రజలకు విద్యుత్ ని దూరం చేసేందుకు విద్యుత్ బిల్లు ను 2025 ను తీసుకు వచ్చారని బీజేపీ ప్రభుత్వం కార్మిక కార్షిక రైతు వ్యతిరేక ప్రభుత్వం గా ఉందని, ఈ లాంటి స మ్మె ల ద్వారా మోడీ మెడలు వంచాలని అన్నారు. ఎంపీడీఓ కార్యాలయం ఎదుట సమ్మె శిబిరం నుండి సంత సె ంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమం లో సీ ఐటీయూ మండల కన్వీనర్ కంబాలపల్లి కొండయ్య, నా యకులు ఎట్టి సరిత, సరిత, నల్లెబోయిన దేవి, పూనెం కు మారి, రమణ, శ్రీదేవి, పూనెం తదితరులు పాల్గొన్నారు. సంఘీభావం తెలిపిన వారుఆదివాసీ గిరిజన సంఘం జిల్లా నాయకులు జెజ్జరి దామోదర్, కెవిపిఎస్ జిల్లా నాయకులు ,ఐద్వా జిల్లా కార్యదర్శి కుర్సం నాగలక్ష్మి, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి బచ్చల కృష్ణబాబు, ఐద్వా మండల అధ్యక్షులు పూలూరి యశోద, పాల్గొన్నారు.

## కార్మిక హక్కుల కోసం పోరాటం కొనసాగుతుంది

కందిక చెన్నకేశవులు




ప్రజాపక్షం/నెక్కొండ:కేంద్ర ప్ర భుత్వ కార్మిక వ్యతిరేక విధానాల కు నిరసనగా దేశవ్యాప్తంగా నిర్వహించిన సార్వత్రిక సమ్మెకు నె క్కొండ మండలంలో విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా ఉదయం నెక్కొండ హైస్కూల్ నుండి అంబేద్కర్ సె ంటర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో వ్యవసా య మార్కెట్ హమాలీలు, ట్రాన్స్‌పోర్ట్ హమాలీలు, దా ద్వాయి కార్మికులు, ఆశా వర్కర్లు, సెకండ్ ఏఎన్ఎంలు, గ్రామ పంచాయతీ మల్టీపర్పస్ ఉద్యోగులు, అంగన్‌వాడీ టీ చర్లు, హెల్పర్లు, స్కావెంజర్లు, ఆటో డ్రైవర్లు, గుమస్తాలు, ట్రాలీ డ్రైవర్లు, చిరు వ్యాపారుల సంఘాల నాయ కులు పెద్దయెత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏఐటియూసి వరంగ ల్ జిల్లా అధ్యక్షులు కందిక చెన్నకేశవులు మాట్లాడుతూ, కార్మికుల హక్కులను కుదించే విధానాలను తక్షణమే ఉపసంహరించుకోవాలని కేంద్ర ప్రభుత్వాని డిమాండ్ చేశారు. కనీస వేతనాల అమలు, ఉద్యోగ భద్రత, సామాజిక భద్రతా హక్కుల పరిరక్షణ కోసం పో రాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. కార్మిక, కర్షక ఐక్యతే దేశ భవిష్యత్తుకు బలమని ఆయన పేర్కొన్నారు.

# క్రీడా ప్రతిభకు బంగారు అవకాశం

### హకీంపేట్ క్రీడా పాఠశాలలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాపక్షం/నెక్కొండ:తెలంగాణ క్రీడా ప్రతిభను వెలికితీసి జాతీయ స్థాయికి తీర్చిదిద్దే లక్ష్యంతో ప్రభుత్వం మరో అడుగు ముందుకు వేసింది. స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ ఆధ్వర్యంలో హకీంపేట్‌లోని తెలంగాణ ప్రభుత్వ క్రీడా పాఠశాలలో 2026...27 విద్యా సంవత్సరానికి నాలుగవ తరగతి ప్రవేశాలకు అర్హత గల విద్యార్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు వైస్ చైర్మన్, ఎండి ఎ సోని బాలదేవి తెలిపారు. క్రీడలపై ఆసక్తి, ప్రతిభ కలిగిన బాలురు 01 సెప్టెంబర్ 2017 నుండి 31 ఆగస్టు 2018 మధ్య జన్మించి ఉండాలని, అభ్యర్థులు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని, ఎంపిక ప్రక్రియలో మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో మొత్తం 9 మోటార్ క్వాలిటీ పరీక్షలు నిర్వహించనున్నారు. రాష్ట్ర స్థాయిలో మెడికల్ పరీక్షలు కూడా జరుగుతాయని అధికారులు వెల్లడించారు. సెలెక్షన్ సమయంలో అభ్యర్థులు ఒరిజినల్ ఆధార్ కార్డు, 3వ తరగతి బోనఫైడ్ సర్టిఫికెట్, జనన ధృవీకరణ పత్రం, 3వ తరగతి బోనఫైడ్ సర్టిఫికెట్, జనన ధృవీకరణ పత్రం, 3వ తరగతి ప్రోగ్రెస్ రిపోర్టులు, కమ్యూనిటీ సర్టిఫికెట్, ఐదు పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలు సమర్పించాల్సి ఉంటుంది. గ్రామీణ ప్రాంతాల నుండి క్రీడాకారులను తీర్చిదిద్దే వేదికగా పేరు గాంచిన హకీంపేట్ క్రీడా పాఠశాలలో ప్రవేశం పొందడం ప్రతిభావంతులైన చిన్నారులకు గొప్ప అవకాశమని అధికారులు పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు అధికారిక వెబ్‌సైట్‌ను సందర్శించాలని సూచించారు.

## విజయోత్సవ ర్యాలీలకు అనుమతి లేదు:ఎస్పి

ప్రజాపక్షం/భూపాలపల్లి :మున్సిపల్ ఎన్నికల ఫలితాల అనంతరం ఎలాంటి విజయోత్సవ ర్యాలీలు, ఊరేగింపులు, బైక్ ర్యాలీలు, డీజేలు, టపాకాయలు కాల్చడం వంటి చర్యలకు అనుమతి లేదని జిల్లా ఎస్పీ సిరిసెట్టి సంకీర్త్ తెలిపారు. గెలిచిన అభ్యర్థులు ఎన్నికల ప్రవర్తనా నియమావళికి కట్టుబడి ఉండాలని సూచించారు. నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తించే వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. లెక్కింపు కేంద్రాల వద్ద శాంతి భద్రతలు కాపాడేందుకు పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రత్యేక బందోబస్తు, క్యూఆర్‌టి టీములు, డాగ్ స్క్వాడ్, బాంబ్ డిస్పోజల్ టీములు, స్ట్రైకింగ్ ఫోర్సులు సిద్ధంగా ఉంచినట్లు పేర్కొన్నారు.

## ఆర్థిక అక్షరాస్యతపై ప్రతిఒక్కరికీ అవగాహన

ప్రజాపక్షం / వేలేరు : ఆర్థిక అక్షరాస్యత,సైబర్ క్రైమ్‌ల పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగిఉండాలని ఎస్‌బిఐ లీడ్ బ్యాంక్ ఎల్‌డిఎం జన్ను మహేందర్ అన్నారు.గురువారం హనుమకొండ జిల్లా వేలేరు మండలం పీచర గ్రామంలోని మహిళాభవనంలో హనుమకొండ జిల్లా ఆర్థిక అక్షరాస్యత కేంద్రం వేలేరు సిఎఫ్ఎల్ కౌన్సిలర్ పత్తిపాక దివ్య ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి ముఖ్యఅథిథిగా హాజరై మాట్లాడారు.ఆధునిక సమాజంలో మానవ మనుగడ సాగించాలంటే సమాచారంతో కూడిన నిర్ణయాలను తీసుకొని వాటిని అవలంబించడంలో సరైన ఆర్థిక నిర్వహణ,ఆర్థిక లావాదేవీల పట్ల ఖాతాదారులు వ్యక్తిగత భీమ,కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న పథకాల లబ్ధిని,లబ్ధిదారులు ఖాతాల ద్వారా పొందుటకై కెవైసి తప్పని సరి అని అన్నారు.ఆన్‌లైన్ ట్రాన్సాక్షన్‌లో అవాంతరాల గూర్చి బ్యాంకుల ద్వారా వివిధ యోజనల గూర్చి అనేక అంశాలను ఆర్థిక అక్షరాస్యత సూచనలే కాకుండా ప్రస్తుత సమాజంలో విచ్చలవిడిగా చెలరేగిపోతున్న సైబర్ క్రైమ్ నేరాల పట్ల ప్రతిఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని కోరారు.కార్యక్రమంలో గ్రామఉపసర్పంచ్ గుడికందుల ప్రశాంత్,సిసి సతీష్,గ్రామపంచాయితీ కార్యదర్శి రాజిరెడ్డి,సిఎఫ్ఎల్ పత్తిపాక దివ్య,మహిళామండల సమైఖ్యఅధ్యక్షురాలు రేణుక,మహిళా సఘాల సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక అక్షరాస్యతే కుటుంబాల భద్రతకు బలమైన పునాది



ప్రజాపక్షం/నెక్కొండ:ఆర్థిక అక్షరాస్యత వారోత్సవం 2026 సందర్భంగా మండలంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఆర్థిక అక్షరాస్యత కేంద్రం ఆధ్వర్యంలో అవగాహనను గురువారం నిర్వహించారు. మండల కౌన్సిలర్ బరిగెల మహేష్ మార్గదర్శకత్వంలో, నెక్కొండ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్ మేనేజర్ బలేష్ అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. శిబిరంలో ప్రజలకు ఆర్థిక వ్యవహారాలపై స్పష్టమైన అవగాహన కల్పించారు. ముఖ్యంగా బ్యాంక్ ఖాతా ప్రాముఖ్యత, కేవైసి వివరాలను సమయానుకూలంగా నవీకరించుకోవాల్సిన అవసరం గురించి వివరించారు. అలాగే ప్రధాన మంత్రి సురక్ష భీమా యోజన, ప్రధానమంత్రి జీవన్ జ్యోతి యోజన, అటల్ పెన్షన్ యోజన, సుకన్య సమృద్ధి యోజన వంటి కేంద్ర ప్రభుత్వ పథకాల ప్రయోజాలను సులభంగా వివరించి ప్రతి కుటుంబం ఈ పథకాలను వినియోగించుకోవాలని సూచించారు. ఏదైనా మోసం జరిగినట్లయితే వెంటనే 1930 టోల్‌ఫ్రీ నెంబర్‌కు ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా బ్రాంచ్ మేనేజర్ బలేష్ మాట్లాడుతూ ఆర్థిక అక్షరాస్యత ఉన్నప్పుడు మాత్రమే వ్యక్తిగత, కుటుంబ ఆర్థిక భద్రత సాధ్యమవుతుంది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నెక్కొండ గ్రామ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్, నెక్కొండ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్‌రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ దొడ్డ విజయ్, రామలింగేశ్వర ఆలయ చైర్మన్ కుమార్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల కోశాధికారి కొల్లు వెంకట సుబ్బారెడ్డి, మాజీ ఎంపిటిసి ఈదునూరి ప్రభాకర్, నేతుల సారంగపాణి, ఏకాంతం, గ్రామ పంచాయతీ కార్యదర్శి దయ్యాల సదానందం, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరై శిబిరాన్ని విజయవంతం చేశారు.

## కార్మికుల హక్కులను కాల రాస్తున్న మోదీ ప్రభుత్వం..

**ప్రజాపక్షం/బెజ్జంకి:**కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులను విస్మరిస్తు కార్పోరేట్ శక్తులకు కొమ్ముకాస్తు నూతనంగా నాలుగు లేబర్ కోడ్‌లను కేంద్రంలో మోడీ ప్రభుత్వం తీసుకొచ్చిందని సిపిఎం మండల కార్యదర్శి తిప్పారపు శ్రీనివాస్ అన్నారు. కేంద్ర ప్రభుత్వ మొండి వైఖరికి నిరసనగా దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా గురువారం మండల కేంద్రంలోని సిపిఎం, సిఐటీయూ ఆధ్వర్యంలో కార్మికులు ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ చౌరస్తా వద్ద నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ కార్యక్రమంలో బొమ్మిడి సాయి కృష్ణ, సంఘ ఎల్లయ్య, గ్రామ పంచాయితీ కార్మికులు బోనగిరి లక్ష్మ ణ్, కోరెపు శివకుమార్, రవి, హమాలి కార్మికులు బోనగిరి లింగం, సత్తయ్య, శ్రీనివాస్, ఆటో యూనియన్, భవన నిర్మాణ కార్మికులు,తదితరులు పాల్గొన్నారు.

## నేడే ఓట్ల లెక్కింపు

**ప్రజాపక్షం/దుబ్బాక:** దుబ్బాక లో ఉత్కంఠ లేపిన మున్సిపాలిటీ ఎన్నికల ఓట్ల లెక్కింపునకు సర్వం సిద్దమైంది. శుక్రవారం దుబ్బాక మున్సిపాలిటీ పరిధిలోని లచ్చపేట మోడల్ స్కూల్‌లో ఉదయం 8గంటలకు లెక్కింపు ఉంటుందని దుబ్బాక మున్సిపాలిటీ కమిషనర్ రమేష్ కుమార్ తెలిపారు. దుబ్బాక 20 వార్డులో 10224 మంది పురుషులు, 11117 మంది మహిళా ఓట్లు ఉండగా, 8736 మంది పురుషులు, 9414 మంది మహిళాలు బుధవారం తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. 20 వార్డులోని ఓట్లను లెక్కింపు కోసం 7 టెబుళ్లు ఏర్పాటు చేసి, మూడు రౌండ్లలో ఫలితాలను వెల్లడించనున్నారు. లెక్కింపు కేంద్రం వద్ద భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసి, అనుమతి పాస్‌లు ఉన్నవారికే ప్రవేశం ఉంటుందన్నారు. గెలిచిన వారు ర్యాలీ, సంబరాలు చేసే చర్యలు తప్పవని దుబ్బాక సీఐ రాజేష్ తెలిపారు.

## అనుమతులు లేకుండా విగ్రహాలు నిర్మించ రాదు..

**ప్రజాపక్షం/బెజ్జంకి:**మండల పరిధిలో అనుమతులు లేకుండా పబ్లిక్ ప్రదేశాల్లో విగ్రహాలు,గద్దెలు నిర్మించ రాదని ఎస్ఐ బి.సౌజన్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.ఎవరైనా షరతులను ఉల్లంగిస్తే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## తునికి నల్ల పోచమ్మ టెండర్ ఆదాయం 52 లక్షల 80, వేలు

**ప్రజాపక్షం/కౌడిపల్లి:** మండలంలో ప్రసిద్ధిగాంచిన శ్రీ నల్ల పోచమ్మ ఆలయ జాతర ఉత్సవాలను పురస్కరించుకొని గురువారం పర్యవేక్షణ అధికారి రవికుమార్, ఆలయ ఈవో రంగారావు ఆధ్వర్యంలో బహిరంగ వేలంపాట నిర్వహించారు. ఈ వేలంలో కొబ్బరికాయల టెండర్ 18 లక్షల 35 వేలు తునికి గ్రామానికి చెందిన తాళ్ల వెంకటరెడ్డి, దక్కించుకున్నాడు. ఓడి బియ్యం, అమ్మవారి చీరలు వేలం పాటను ఎనిమిది లక్షల 5 వేలు తునికి గ్రామానికి చెందిన రామ్ కిషోర్ రెడ్డి దక్కించుకున్నాడు. ఆలయ ప్రాంగణం లోని మడిగలు (షెటర్స్) ఈ వేలం పాటలో ఒకటవ షేట్టర్‌ను తునికి గ్రామానికి చెందిన చెల్లా ప్రశాంత్, 3 లక్షల 5 వేలకు దాక్కించుకున్నాడు. 2వ షేటర్, మూడు లక్షల 15 వేలకు గ్రామానికి చెందిన మల్లేశం, దక్కించుకున్నాడు. మూడవ షట్టర్ 3 లక్షల 80 వేలకు తునికి గ్రామానికి చెందిన మధుసూదన్ గౌడ్ దక్కించుకున్నాడు. అలాగే నాలుగవ షటర్ (డబ్బా) రెండు లక్షల 35 వేల రూపాయలకు తునికి గ్రామానికి చెందిన భిక్షపతి దక్కించుకున్నారు. టెంట్ హౌస్ వేలంపాటను 13 లక్షల 60 వేల కు తునికి గ్రామానికి చెందిన మాణిక్య రెడ్డి దక్కించుకున్నాడు. వెహికల్ పార్కింగ్ వేలం పాటలో 45 వేలకు తునికి గ్రామానికి



చెందిన మధు దక్కించుకున్నాడు. ఈ ఆదాయాన్ని బ్యాంకులో జమ చేయడం జరుగుతుందని ఈవో రంగారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ వెంకట్ రెడ్డి, ఆలయ కమిటీ మాజీ చైర్మన్ గోపాల్ రెడ్డి, సాయ గౌడ్, చల్ల మల్లేశం, మాజీ డైరెక్టర్ నారాయణరెడ్డి, ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు, శ్రీనివాస్, పద్మ, బాల్రాజ్ రెడ్డి, పర్వతాలు, వడ్ల ప్రభాకర్ చారి, మాజీ ఉప సర్పంచ్లులు కొండల్ రెడ్డి, కుంద్దలి శేఖర్, నాయకులు మాణిక్య రెడ్డి, మాజీ సర్పంచ్ సాయిలు, మహేందర్ రెడ్డి, మధు గౌడ్, ప్రవీణ్ గౌడ్, వీరేశం గౌడ్, గ్రామ ప్రముఖులు టెండర్ పటాదారులు తదితరులు పాల్గొన్నారు.

## బి.వి.రాజ్ ఇంజనీరింగ్‌లో ఘనంగా ప్రారంభమైన జాతీయ సదస్సు

**ప్రజాపక్షం/నర్సాపూర్:**నర్సాపూర్ పట్టణ సమీపంలోని బివిఆర్ఐటి ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం ఎరిస్ 2026 జాతీయ సదస్సు ఘనంగా ప్రారంభమైంది, రెండు రోజులపాటు జరగనున్న ఈ సదస్సులో ప్రముఖ శాస్త్రవేత్తలు, పరిశోధకులు, అధ్యాపకులు, పరిశ్రమ నిపుణులు, యువ శాస్త్రవేత్తలు పాల్గొని సరికొత్త పరిశోధనలను పంచుకోనున్నారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన ఆర్.కృష్ణమోహన్ రావు అసోసియేట్ డైరెక్టర్ డిఆర్‌డిఎల్ హైదరాబాద్ హాజరై ప్రసంగించారు. వేగవంతమైన ప్రతిస్పాదన అవసరమయ్యే పరిస్థితుల్లో కాంప్యుటేషన్ సాధనాల అవసరాన్ని ప్రస్తావించారు. భవిష్యత్ తరాల కోసం వనరుల సంరక్షణ బాధ్యతను గుర్తు చేస్తూ వాతావరణంలో జరుగుతున్న అసాధారణ మార్పుల కారణాలను శాస్త్రీయంగా అధ్యాయం చేయాల్సిన అవసరాన్ని వివరించారు. దేశీయ గ్లోబల్ ప్రయోజనాల రక్షణకు బలమైన వ్యవస్థను అభివృద్ధి చేయాలని అన్నారు. అనంతరం విష్ణు




విద్యాసంస్థల వైస్ చైర్మన్ రవిచంద్రన్ రాజగోపాల్ మాట్లాడుతూ, ఎరిస్ 2026 ను స్టార్ కన్సార్టియం గా అభివర్ణించి సంయుక్త పరిశోధనకు ఇది ఒక విలువైన వేదిక అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బివిఆర్ఐటి ప్రిన్సిపాల్ సంజయ్ దుబే, డైరెక్టర్ లక్ష్మీప్రసాద్, విభాగాధిపతి మృణలిని శశాంక, అధిపతులు అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ బాపిరాజు, ఆర్గనైజింగ్ సెక్రటరీ సలావుద్దీన్ పాల్గొన్నారు.

## తహసీల్దార్ కార్యాలయం ముందు అంగన్వాడీ సిబ్బంది ధర్నా

**ప్రజాపక్షం/అల్లాదుర్గం:**అంగన్వాడి కేంద్రాల పర్యవేక్షణ బాధ్యత సర్పంచ్ లకు అప్పగించే నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే వెనక్కి తీసుకోని, ఐసిడిఎస్ అధికారులకు అప్పగించాలని సిఐటియు అల్లాదుర్గం మండల అధ్యక్షురాలు మంజుల అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, అంగన్వాడి ఉద్యోగులను అవమానపరచడం సరైన పద్ధతి కాదన్నారు. అంగన్వాడి ఉద్యోగుల ఉద్యోగ భద్రతకు ముప్పు కలిగించే చర్యలు చేపట్టొద్దన్నారు. ఆన్లైన్ వ్యవస్థ కొనసాగుతున్న తరుణంలో అంగన్వాడి సరుకులు పక్కదారి ఎలా పడతాయన్నారు. గ్రామాల్లో ఎలాంటి సర్వేలు నిర్వహించాలన్న ముందు అంగన్వాడి టీచర్ల కే ప్రాధాన్యత కల్పించి వివరాలను ప్రభుత్వం సేకరిస్తుందన్నారు. కానీ అంగన్వాడీ ఉద్యోగులను దొంగలుగా చిత్రీకరించడం బాధాకరమన్నారు. ప్రభుత్వం వెంటనే అంగ



న్వాడి కేంద్రాల పర్యవేక్షణ బాధ్యతలను సర్పంచ్లకు కాకుండా ఐసిడిఎస్ అధికారులకు అప్పగించాలని అల్లాదుర్గం తహసిల్దార్ కార్యాలయం ఎదుట సమ్మె నిర్వహించి తహసిల్దార్ మల్లయ్య కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల అంగన్వాడీ ఉద్యోగులు, ఆశ వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

## సిఐటియు సమ్మె విజయవంతం

**ప్రజాపక్షం/కౌడిపల్లి :**కేంద్ర కార్మిక సంఘాలు, రైతు వ్యవసాయ కార్మిక సంఘాల ,సంయుక్త కిసాన్ మోర్చా ఇచ్చిన పిలుపుమేరకు మెదక్ జిల్లా కౌడిపల్లి మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయం వద్ద సభ జరుపుకొని మహా ర్యాలీ గా వెళ్ళి రాస్తారోకో చేసి నిరసన సభ జరిగింది. మెదక్ జిల్లా కోశాధికారి కే.నర్సమ్మ మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం అత్యంత ప్రమాదకరమైన కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్ తెచ్చి కార్మిక వర్గంపై యుద్ధం చేస్తుందని, మోడీ ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని, పారిశ్రామిక రంగాన్ని దివాలా తీయించడానికి, కార్మికులను కట్టు బానిసలుగా మార్చడానికి, ప్రభుత్వ బ్యాంకులను ప్రైవేటీకరించడానికి, బ్యాంకులను కుదించడం, ఇన్సూరెన్స్ రంగంలో విదేశీ బహుళ జాతి కంపెనీలను ఆహ్వానించి దేశ సంపాదన మొత్తం విదేశాలకు కట్టబెట్టడానికి, ప్రైవేట్ రంగాన్ని ప్రోత్సహిస్తున్నారాని ఎనిమిది గంటల పనిని పెంచడం, కనీస వేతనాలు లేకుండా యాజమాన్యాలు మోసం చేయడానికి, సంఘం పెట్టుకునే హక్కులు ,పోరాడే హక్కులు ,భేరసారాల హక్కులు హరిస్తున్నాడని, బ్రిటిష్ వాడు సమ్మె హక్కు, సంగం పెట్టుకునే హక్కును కూడా కాలరాయడాన్ని, ఉద్యోగ కార్మిక వర్గం తీవ్రంగా ఖండిస్తుందన్నారు. ఈ సమ్మె దేశభక్తి పూరితమైన సమ్మె అని కొనియాడారు. ఈ సమ్మెలో 35 కోట్ల మంది కష్టజీవులు పాల్గొన్నారని, జిల్లాలో పలు పరిశ్రమలు బ్యాంకులు షాపింగ్ మాల్స్ ఇతర వాణిజ్య సంస్థలు మూతపడ్డాయని సుమారు 50 కోట్ల రూపాయలు నష్టపోయారని, పెట్టుబడుదారులకు, కార్పొరేట్లకు ,విదేశీ బహుళ జాతి కంపెనీలకు లాభాలు చేకూర్చడమే ధ్యేయంగా లేబర్ కోడ్ తెచ్చాడని, మోడీ నాయకత్వంలో బిజెపి ప్రభుత్వం కార్మికులకు వ్యతిరేకంగా 14 గంటలు పని బిజెపి పాలిత రాష్ట్రాల్లో తెచ్చాడని, సంఘం లేకుండా చేయడము, పోరాడే హక్కులు



ఇన్సూరెన్స్ రంంగ ల్లో ,బ్యాంకు రంగంల్లో ప్రైవేటు బ్యాంకులు, ప్రైవేట్ భీమా కంపెనీలను విస్తృతంగా ప్రవేశపెట్టాడని, మరోవైపున ప్రభుత్వ రంగాన్ని ప్రైవేటీకరిస్తూ నిర్వీర్య పరుస్తున్నారని, ఎల్ఐసి, పోస్టల్ టెలికం, రైల్వే విద్యుత్తు, బొగ్గు చబురు, విమానయానం తదితర వాటిల్లో ప్రైవేటీకరణ ప్రోత్సహిస్తున్నదని వారు తీవ్రంగా మోడీ గవర్నమెంట్ ను విమర్శించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు, హెల్పేర్లు, ఆశ నాయకులు కార్మికులు గ్రామ పంచాయతీ కార్మికుకు, బిసిడబ్ల్యూ, హమాలీ కార్మికులు పాల్గొన్నారు.

## నేడే తెలనున్న ఆభ్యర్థుల భవితవ్యం ఓటర్ల నాడీని కనిపెట్టలేని నాయకులు

**ప్రజాపక్షం/హుస్నాబాద్:**హుస్నాబాద్ మున్సిపల్ ఎన్నికల్లో హోరా హోరిగా సాగిన ఎన్నిక సమరంలో నేవ్వానేనా అన్నట్లుగా సాగిన ఫలితాల భవితవ్యం నేడు తెలనుంది . పట్టణలో మొత్తం 20 వార్డులకు గాను మున్సిపల్ చైర్మెన్ ఎస్సీ జనరల్‌కు రిజర్వేషన్ కాగా , 6 జనరల్ మహిళ,0 4 జనరల్, ఎస్సీజనరల్ 02 ,ఎస్సీజనరల్ 02 , ఎస్టీజనరల్ 01 , బీ సీ మహిళ 02 బీ సీ జనరల్ 03 గా రిజర్వేషన్లు ఖారుచేశారు. అందులో ముఖ్యంగా ఎస్సీ జనరల్ నుండి 17 వార్డు, చైర్మెన్ అభ్యర్థి కేడం లింగమూర్తి కాంగ్రెస్ పార్టీ నుండి పోటీలో ఉండగా బిఆర్ ఎస్ పార్టీ గతంలో లింగమూర్తి ని 1 వార్డును పోటీచేసి నుంచి గెలిన గాదెపాక రవిందర్ పోటీలో ఉండగా ఇరువురి మధ్య గట్టి పోటీ నెలకొంది. పోటాపోటీగా ఖర్చులు వెనుకాడ కుండ ఓటర్లును ప్రసన్నం చేసుకునేందు పోటీ పడ్డారు. అలాగే 18 వార్డులో తాజా మాజీ కౌన్సిలర్లు వాల సుప్రజా, బిఆర్ ఎస్ నుండి పోటీ చేయగా గతంలోయబిఆర్ ఎస్ నుండి మున్సిపల్ వైస్ చైర్మెన్ ఐలేని అనితరెడ్డి కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకుని గట్టి పోటీనిచ్చారు. ఇరువురి మధ్యనువ్వానేనా అన్నట్లుగా సాగింది. 15 వార్డు నుండి గతంలో మున్సిపల్ చైర్మెన్ గా ఉన్న అకుల రజిత వెంకన్న కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకుని మరోమారు పోటీలో దిగారు. వారికి బిఆర్ ఎస్ అభ్యర్థి చిత్తారి మంజులశ్రీనివాస్ గట్టి పోటీనిచ్చారు. వీటితో పట్టణంలోని అన్ని వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ నువ్వా నేనా అన్నట్లుగా సాగింది. మంత్రి పొన్నం ఇలాకాలో బి ఆర్ ఎస్ కాంగ్రెస్ మధ్య గట్టి పోటీ ఉన్నప్పటికిని కాంగ్రెస్‌కు 14 వార్డుల్లో బిఅర్ ఎస్ కు 6 వార్డుల్లోను గెలుపు తథ్యమని అంటున్నారు. బిజెపికి 1 స్వతంత్ర అభ్యర్థి ఒకరుగా గెలుపొందె అవకాశం ఉంది. ఎదిఏమైన మున్సిపల్ పిఠం కాంగ్రెస్ పార్టీ కైవశం చేసుకోనుంది.

**హుస్నాబాద్:** సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మున్సిపల్ ఎన్నికల ఓట్లు లెక్కింపు కు ఏర్పాట్లను పూర్తి చేసినట్లు అధికారులు తెలిపారు. పట్టణం శివారులో మోడల్ స్కూల్ లోని స్ట్రాంగ్ రూంలో బ్యాలెట్ బాక్స్‌లను భద్రపరచగా , అందులో నే కౌంటింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. 20 వార్డులకు గాను మొత్తం 7 టెబుళ్లలోను మూడు రౌండ్లు గా 50 మంది సిబ్బంది ఓట్లను లెక్కించన్నున్నారు. పట్టణంలోని మొత్తం ఓట్లు 19227 ఓటర్లకు గాను 16,192ఓట్లు పోలయ్యాయి. ఉదయం 7 గంటల నుండి 5 గంటల వరకు లెక్కింపు పూర్తి చేయన్నుట్లు ఎన్నికల అధికారులు తెలిపారు.

## సిద్దిపేట జిల్లాలో మున్సిపల్ ఎనికలకు నేడు కౌంటింగ్

**ప్రజాపక్షం/ సిద్దిపేట :** సిద్దిపేట జిల్లాలోని నాలుగు మున్సిపాల్టీలు దుబ్బాక, గజ్వేల్, చేర్యాల, హుస్నాబాద్ ఎన్నికలకు ఓట్ల లెక్కింపుకు అధికార యంత్రాంగం అంతా సిద్ధం చేశారు. జిల్లాలోని నాలుగు మున్సిపాల్టీల్లో 1లక్ష 1వేయి 85 మంది ఓటర్లకు 82 921 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. 82.03 శాతం పోలింగ్ నమోదైంది. 40380 మంది పురుషులు, 42536 మంది మహిళలు, ఇతరులు ఐదుగురు వున్నారు.చేర్యాల మున్సిపాల్టీలో 11.491 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. 12 వార్డులకు కౌంటింగ్ కోసం ఏడు టెబుల్స్, 26 పోలింగ్ సిబ్బందిని నియమించారు. దుబ్బాకలో 18150 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. 20 వార్డులకు ఏడు టెబుల్స్‌ను ఏర్పాటు చేసి 26 మంది పోలింగ్ సిబ్బందిని కేటాయించారు. గజ్వేల్‌ప్రజ్ఞాపూర్‌లో 37088 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. 20 వార్డులకు 14 టెబుల్స్ ఏర్పాటు చేసి, 40 మంది కౌంటింగ్ సిబ్బందిని నియమించారు. హుస్నాబాద్ మున్సిపాల్టీలో 16192 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు.20 వార్డులకు 7 టెబుల్స్‌నుఏర్పాటు చేసి 26 మంది పోలింగ్ సిబ్బందిని కేటాయించారు. వీరితో పాటు అదనంగా 20 శాతం రిజర్స్ సిబ్బందిని ర్యాండమైజేషన్ పద్దతిలో నియమించారు.

## శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ ఆధ్వర్యంలో మిషన్ టెన్త్ క్లాస్ ప్రోగ్రాం

**ప్రజాపక్షం/నిజాంపేట్:**నిజాంపేట మండల కేంద్రం లోని జడ్.పి.హెచ్.ఎస్ హైస్కూల్లో మరియు నస్కల్ గ్రామంలోని జడ్పిహెచ్ఎస్ హైస్కూల్లో ప్రోగ్రామ్ నిర్వహించడం జరిగింది. శ్రీ రామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ పేద, మధ్యతరగతి విద్యార్థులకు అందించే ఒక గొప్ప ఆర్థిక బహుమతి అందరూ దీనిని సద్వినియోగం చేసుకోగలరని చెప్పడం జరిగింది. దీనిలో తభాగంగా ఈ కార్యక్రమంలో స్కూల్ హెచ్‌ఎం, బ్రాంచ్ మేనేజర్ నాగరాజు అదేవిధంగా డెవలప్మెంట్ ఆఫీసర్ మురళి, ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది.

## స్నేహితుల కుటుంబానికి సాయం



**ప్రజాపక్షం/నిజాంపేట్:**నిజాంపేట మండల పరిధిలోని బచ్చు రాజు పల్లి గ్రామానికి చెందిన రాజలింగం తల్లి రాజవ్వ అనారోగ్యంతో మరణించడం జరిగింది. వారి కుటుంబ ఆర్థిక పరిస్థితి బాగోలేనందున చిన్ననాటి స్నేహితులందరూ కలిసి వారి కుటుంబానికి 10వేల రూపాయలు ఆర్థిక సాయాన్ని అందించారు. మునుముందు ఆ కుటుంబానికి అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో జిపి స్వామి, చంద్రశేఖర్, లాజర్,మహేష్, బీరయ్య తదితరులు పాల్గొన్నారు

## చల్మెడలో వివో ఏల సమావేశం

**ప్రజాపక్షం/నిజాంపేట్:**నిజాంపేట మండల పరిధిలోని చల్మెడ గ్రామంలో గురువారం వెలుగు గ్రామ సమైక్య వివోల సమావేశాన్ని ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఈ సమావేశంలో కిశోర బాలికల సంఘాలలో లేని వారిని సంఘంలో చేర్పించుకున్నామన్నారు. అలాగే నూతనంగా ఎన్నికైన గ్రామపంచాయతీ పాలకవర్గాన్ని గ్రామైక్య సంఘం మహిళలు శాలువాతో సన్మానించారు. గ్రామంలో గ్రామాభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తామని గ్రామ సర్పంచ్ బొమ్మెన మల్లేశం, తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం అశోక్, సీసీ వెంకటరాజ్యం, వివో ఏలు రామలక్ష్మి, లలిత, భార్గవి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## డివైడర్‌కు ఢీకొని యువకుడికి గాయాలు

**ప్రజాపక్షం/అల్లాదుర్గం:**డివైడరుకు ఢీకొని యువకుడికి గాయాలు ఈ ఘటన గురువారం ఐబి చౌరస్తా దగ్గర చోటుచేసుకుంది స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం అల్లాదుర్గం మండలం చిల్వేరా గ్రామానికి చెందిన చాకలి లవకుశ 29 సం తండ్రి సంగయ్య తన టీవీఎస్ ఎక్సెల్ పై అల్లాదుర్గం నుండి సిల్వర్ గ్రామానికి వెళుతున్న సమయంలో అదుపు తప్పి డివైడర్ కు ఢీకొని గాయాలు తగిలి స్పృహ తప్పి పడిపోయినట్లు తెలిపారు. గ్రామస్తులు అంబులెన్స్ కు సమాచారం ఇవ్వగానే ఘటన స్థలానికి చేరుకొని జోగిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## కాంగ్రెస్ ఘన విజయం సాధిస్తుంది

**ప్రజాపక్షం/జనగామ టౌన్:** జనగామ నియోజకవర్గంలో నియోజకవర్గ ఇంచార్జి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి నాయకత్వంలో జనగామ పట్టణంలో, చేర్యాల పట్టణ మున్సిపాలిటీలలో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధిస్తుందని జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ కమిటి సభ్యులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బక్క శ్రీనివాస్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేశారని ప్రజల మద్దతు తమకే ఉందన్నారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలే తమకు విజయాన్ని తెచ్చిపెడతాయన్నారు.

# కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్స్ రద్దు

### ఎన్‌పిఆర్‌డి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.అడివయ్య

**ప్రజాపక్షం/నర్సాపూర్:**కేంద్ర ప్రభుత్వ తీసుకువచ్చిన కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలని, ప్రజా కార్మిక రైతు వ్యతిరేక విధానా లు నశించాలంటూ అదేవిధంగా ఉపాధి హామీ చట్టాన్ని పరిరక్షించాలని ఎన్‌పిఆర్‌డి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.అడివయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం నర్సాపూర్ పట్టణంలో సిఐటియు ఆధ్వర్యంలో సమ్మె సందర్భంగా చిల్డ్రన్స్ పార్క్ నుంచి నర్సాపూర్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించి, రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎం.అడివయ్య మాట్లాడుతూ, కార్మికులు పోరాడి సాధించుకున్న 29 చట్టాలను రద్దుచేసి తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ రంగ సంస్థల ను కార్పొరేట్ శక్తులకు అమ్ముతూ దేశ సార్వభౌమత్వాన్ని తాకట్టు పెడుతున్నారని ఆరోపించారు. కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ విధానాన్ని రద్దు చేయాలని ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడాలని ఉపాధి హామీ చట్టాన్ని కాపాడాలని ఆయన డిమాండ్ చేశారు. రైతులకు వ్యతిరేకంగా తెచ్చిన విత్తన, విద్యుత్ సవరణ చట్టాలను రద్దు చేయాలని అన్నారు. గ్రామపంచాయతీ కార్మికులు, అంగన్వాడీ వర్కర్స్, వివోఏ, ఆశ వర్కర్స్, మధ్యాహ్నం భోజనం, భవన నిర్మాణ,హమాలి కార్మికుల సమస్యలను పరిష్కరించాలని వారికి కనీస వేతనం 26000 నిర్ణయించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు కడారి నాగరాజు, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి బీఎస్పీ పార్టీ నాయకులు జనార్ధన్ గౌడ్, యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్, అంగన్వాడీ యూనియన్ జిల్లా అధ్యక్షులు అన్నపూర్ణ, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పటాన్‌చెరులో గర్జించిన కార్మిక లోకం

### బిఆర్‌టియు ఆధ్వర్యంలో 500 ద్విచక్రవాహనాలతో భారీ నిరసన ర్యాలీ



**ప్రజాపక్షం /పటాన్‌చెరు :** సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు గురువారం బిఆర్టియు రాష్ట్ర కార్యదర్శి యాదగిరి యాదవ్ నేతృత్వంలో పటాన్చెరు లో దేశవ్యాప్త సమ్మెలో భాగంగా నిరసన ర్యాలీ నిర్వహించారు. ఐలా కార్యాలయం నుంచి పాషా మైలారం పారిశ్రామిక వాడి వరకు 500 మంది ద్విచక్రాలతో ప్రదర్శించారు. ఈసందర్భంగా పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ర్యాలీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పటాన్చెరు ఆసియాలో అతిపెద్ద పారిశ్రామిక క్లస్టర్‌గా పేరుగాంచిందని కొత్త చట్టాలు ,కార్మికులను అణచివేస్తాయని ఎమ్మెల్యే ఆందోళన వ్యక్తం చేశారు. ప్రాథమిక హక్కులను కాలరాసేలా చట్టాలు రూపొందాయని మోడీ ప్రభుత్వం పునరాలోచించకపోతే తీవ్ర ప్రతిఘటనలు ఎదుర్కొంటుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గూడెం మహిపాల్‌రెడ్డి తో పాటు సీనియర్ నాయకులు గూడెం మధుసూదన్‌రెడ్డి, బార్టీయు జిల్లా అధ్యక్షులు శివశంకర రావు, నర్రా బిక్షపతి కార్మిక నాయకులు లక్ష్మారెడ్డి, మాదవరావు, భాస్కర్‌రెడ్డి, సతీష్, శివ, సురేష్, రమేష్, తిరుపతి గౌడ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# పటాన్‌చెరులో భారీ నిరసన ర్యాలీ

### కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు నూతన కోడ్లను రద్దు చేయాలి



**ప్రజాపక్షం /పటాన్‌చెరు :** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు నూతన లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ పటాన్‌చెరులో సిఐటియు ఆద్వర్యంలో బిఆర్ఎస్ నాయకులు బారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కార్మికుల హక్కులను హరించే విధంగా ఉన్న ఈ లేబర్ కోడ్‌లు అమల్లోకి వస్తే ఉద్యోగ భద్రతకు తీవ్రమైన ముప్పు ఏర్పడుతుందని కార్మిక వర్గం జీవనోపాది దెబ్బతింటుందని తెలిపారు. కార్మికుల హక్కుల పరిరక్షణ, కోసం బిఆర్ఎస్ ఎప్పుడు ముందుండి పోరాడుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు రాష్ట్ర నాయకులు, మల్లికార్జున్ రాష్ట్ర సభ్యులు రాజయ్య, వాజిద్ అన్న అలాగే వివిధ రాష్ట్ర జిల్లా నాయకులు ,కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నేటి నుంచి సిద్దుల గుట్టలో బ్రహ్మోత్సవాలు

### కోరిన కోర్కెలు తీర్చే కొడవటూరు సిద్దేశ్వరుడు

**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** భక్తుల పాలిట కొంగు బంగారంగా విరాజిల్లుతున్న బచ్చన్నపేట మండలంలోని కొడవటూరు సిద్దేశ్వర స్వామి ఆలయంలో ఈనెల 13 నుంచి 16 వరకు నిర్వహించనున్న బ్రహ్మోత్సవాలకు ముస్తాబైంది. నాలుగు రోజుల పాటు సిద్దుల గుట్టపై అంగరంగ వైభవంగా నిర్వహించే బ్రహ్మోత్సవాలు, శివపార్వతుల కళ్యాణం, అగ్ని గుండాల ప్రవేశం మొదలగు కార్యక్రమాలు ఘనంగా నిర్వహించేందుకు ఆలయ వర్గాలు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాయి. ఆలయ సమీపంలోని విశాల మైదానంలో నిర్మించిన కళ్యాణమండపంతో పాటు సిద్దేశ్వర స్వామి కొలువుదీరిన ఆలయాన్ని సుందరంగా తీర్చిదిద్దారు. బ్రహ్మోత్సవాల నేపథ్యంలో హైధరాబాద్, జనగామ, యాదగిరిగుట్ట, భువనగిరి ప్రాంతాల నుంచి వచ్చే భక్తుల సౌకర్యార్థం సిద్దేశ్వర స్వామి ఆలయానికి ఆర్టీసి బస్సు సౌకర్యం కూడా కల్పించింది. అంతేగాకుండా మండల కేంద్రమైన బచ్చన్నపేట నుండి ఆటోలు కూడా నడుస్తాయి. కాగా ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ ఈవో చిందం వంశి తెలిపారు.

**నిత్యం కార్యక్రమాల వివరాలు...**

ఈ నెల 13న ఉదయం గంగా పూజ, రుత్విక సన్మానం, శతరుద్రాభిషేకం, మంత్రపుష్పం, మంగళహారతి, తీర్థ ప్రసాద వినియోగం ఉంటుంది. 14న మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, బిల్వార్చన, మంగలహారతి, మంత్రపుష్పం, రుద్రహోహం, శతరుద్రాభిషేకం, మంగళహారతి, మంత్రపుష్పం, తీర్థ ప్రసాద వినియోగం ఉంటుంది. 15న మహాశివరాత్రి ప్రాతఃకాలము, మహాన్యాస రుద్రాభిషేకం, సామూహిక రుద్రాభిషేకం, దిష్టికుంభం, శ్రీభద్రకాళి వీరభద్రేశ్వర స్వామి ఆహ్వానం, రాత్రి 7:01 గంటలకు శివపార్వతుల కళ్యాణం, రాత్రి లింగోద్భవకాల పూజ, అగ్నిగుండ ప్రజ్వలన, భద్రకాళ పూజ ఉంటుంది. 16న తెల్లవారు జామున 5 గంటలకు అష్టదిక్పాల పూజ, బలిహరణ, అగ్ని పూజ, అగ్నిగుండ ప్రవేశం, ఉదయం 8 గంటలకు గెల్పు ఆశీర్వాదం వంటి కార్యక్రమాలు నిర్వహిస్తారని ఈవో చిందం వంశీ, ఆలయ ప్రధాన పూజారి ఓం నమశివాయ, ఆలయ సిబ్బంది శ్రీనివాస్, లక్ష్మి కాంత్‌రెడ్డి, భాను ప్రకాశ్‌రెడ్డి తెలిపారు.

## మున్సిపల్ కౌంటింగ్‌కు ఏర్పాట్లు పూర్తి: కలెక్టర్

**ప్రజాపక్షం/మెదక్ :** మున్సిపల్ ఎన్నికల్ కౌంటింగ్ కు అన్ని ఏ ర్పాట్లు పూర్తి అయ్యాయని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. తూప్రాన్, నర్సాపూర్, రామయంపేట మున్సిపల్ ఎన్నికల స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ కేంద్రాలను ఆర్డీవో, మున్సిపల్ కమిషనర్ లతో కలసి కలెక్టర్ పరిశీలించారు. కౌంటింగ్ సిబ్బందికి పలు సూచనలు సలహాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సంఘం నియమాలను పాటించి కౌంటింగ్ ప్రక్రియ జరగలన్నారు. కౌంటింగ్ సిబ్బందికి శిక్షణ పూర్తి చేశామని, శుక్రవారం ఉదయం 8 గంటలకు కౌంటింగ్ ప్రారంభం అయితుందన్నారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున శాంతి భద్రతకు భంగం కలుగకుండా కౌంటింగ్ నిర్వహణకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పి సిఇఒ ఎల్లయ్య, తూప్రాన్ ఆర్‌డిఒజయా చంద్రారెడ్డి, డైట్ ప్రిన్సిపల్ రాధ కిషన్, తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్‌లు ఉన్నారు.

## జగ్గారెడ్డిపై కేసు నమోదు .. ఇసి ఆదేశాలతో చర్యలు

**ప్రజాపక్షం /సంగారెడ్డి :**సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డిపై పట్టణ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదైంది. నిన్న జరిగిన ఎన్నికలో 34వ వార్డులోఅవతల పార్టీ వాళ్లు రిగ్గింకు పాల్పడుతున్నారని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అడ్డుకోబోయారు. అక్కడే విధుల్లో ఉన్న సీఐ శివకుమార్ అతడి గల్లా పట్టి తోసినట్టు వారు ఆరోపిస్తూ జగ్గారెడ్డికి పిర్యాదు చేశారు. విషయం తెలుసుకున్న వెంటనే హుటాహుటిన అక్కడికొచ్చిన జగ్గారెడ్డి సీఐ పై ఒకసారిగా బూతులు మాట్లాడుతూ శివామెత్తారు . దీంతో అక్కడ ఉద్రిక్తత వాతావరణం నెలకొన్నది ఈ విషయాన్ని సీరియస్‌గా తీసుకున్న ఎన్నకల సంఘం జగ్గారెడ్డి పై కేసు నమోదు చేయాల్సిందిగా ఆదేశించింది. ఈసీ ఆదేశాలతో గురువారం ఆయనపై సంగారెడ్డి పట్టణ పోలీస్‌స్టేషన్ లో కేసులు నమోదు చేసినట్లు పట్టణ సీఐ రామునాయుడు తెలిపారు.

## ఐదు మున్సిపాలిటీలలో గులాబీ జెండా ఎగరేస్తున్నాం

**ప్రజాఫక్షం /పటాన్‌చెరు:**ఐదు మున్సిపాలిటీలలో గులాబి జెండా ఎగరేస్తున్నామని, ప్రతి ఓటు కీలకమేనని కౌటింగ్ ఏజెంట్లు అభ్యర్థులతో ఎమ్మెల్యేజిఎంఆర్ సమీక్ష సమావేశం నిర్వహిచారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ మార్గదర్శకత్వంతో మాజీ మంత్రివర్యులు కేటీఆర్ హరీష్‌రావుల నాయకత్వంలో పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని ఐదు మున్సిపాలిటీలలో గులాబి జెండా ఎగురవేసి కేసీఆర్ కు గిఫ్టుగా అందిస్తామని ధీమా వ్యక్తం చేశారు. గురువారం పటాన్చెరు డివిజన్ పరిధిలోని జిఎంఆర్ ఫంక్షన్ హాల్‌లో నియోజకవర్గం పరిదిలోని ఇంద్రేశం, ఇస్నాపూర్, గడ్డపోతారం, జిన్నారం, గుమ్మడిదల, మున్సిపాలిటీలలో బిఆర్ఎస్ నుండి బరిలో దిగిన కౌన్సిలర్ అభ్యర్థులు సీనియర్ నాయకులు కౌటింగ్ ఏజెంట్లతో ఎమ్మెల్యే సమీక్ష నిర్వహించారు. నేడు జరగనున్న మున్సిపల్ ఓట్ల లెక్కింపులో కౌన్సిలర్ అభ్యర్థులు కౌటింగ్ ఏజెంట్లు నిర్దేశించిన సమయంలో హాల్ లోకి వెళ్లాలని తెలిపారు. కౌటింగ్ జరిగే సమయంలో ప్రతి ఓటును నిశితంగా పరిశీలించాలని ఏదైన సందేహం అనిపిస్తే వెంటనే సంబందిత అధికారుల దృష్టికి తీసుకుని వెళ్లాలని తెలిపారు. గెలుపు ధ్రువీకరణ పత్రం అందించే వరకు అప్రమత్తంగా ఉండాలని కోరారు. అధిష్టానం సూచనలకు అనుగుణంగా గెలిచిన అభ్యర్థులందరూ ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన క్యాంపులకు చేరుకోవాలని కోరారు. ప్రతిపక్ష పార్టీల ప్రలోభాలకు ఎట్టి పరిస్థితిలో లోను కాకూడదని ఆదిష్టాన నిర్ణయాన్ని ఉల్లంఘిస్తే పదవి కోల్పోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ప్రతి మున్సిపల్ పరిధిలోని సీనియర్ నాయకులు మాజీ ప్రజా ప్రతినిధులు అభ్యర్థులతో సమన్వయం చేసుకోవాలని కోరారు. బూటకపు హామీలు ,మోసపూరిత ప్రకటనలతో రాష్ట్రంలో అదికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం గడచిన రెండున్నర సంవత్సరాలుగా ప్రజలకు చేసింది ఏమి లేదని దుయ్యాబట్టారు. 6 గ్యారంటీలను అమలు చేయకపోవడంతో పాటు ప్రజా వ్యతిరేక నిర్ణయాలు తీసుకుంటూ అభివృద్ధి సంక్షేమాలను తుంగలో తొక్కిందని ఆరోపించారు. ప్రజలు తిరిగి కేసీఆర్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని ఇందుకు అనుగుణంగానే మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ ఘన విజయం సాధించబోతుందని దీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్, డిసిసిబి మాజీ వైస్ చైర్మన్, మాణిక్యం, మాజీ ప్రజా ప్రతినిధులు శంకర్‌యాదవ్, సపాన దేవ్, సుదాకర్ రెడ్డి, బాల్‌రెడ్డి, గోవర్ధన్‌రెడ్డి ,కుమార్‌గౌడ్, సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.